RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 7 జనవరి 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:183

## సింగరేణి ఆసుపత్రుల్లో మార్చి నాటికి డాక్టర్ల సిబ్బంది ఖాళీల భర్తీ

### సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ లాబ్ ప్రారంభిస్తాం

### అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను రాబోయే 2026 మార్చి నాటికి పూర్తిగా భర్తీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. మంగళవారం అసెంబ్లీలో సింగరేణి పై జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం 11 మంది కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారని 32 మంది డాక్టర్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని త్వరలోనే ఆ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. 176 పారామెడికల్ సిబ్బంది అంతర్గత నియామకం ప్రక్రియ కొనసాగుతున్నదని వెల్లడించారు. రామగుండంలో క్యాత్ లాబ్ నిర్మాణం పిపిపి మోడల్ లో చేపడుతున్నామని కాంట్రాక్ట్ అవార్డు కూడా పూర్తయిందని తెలిపారు 75 రోజుల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రుల్లో మందుల సౌకర్యం కల్పిస్తున్నామని, సిపిఆర్ఎంఎస్ పథకం అందుబాటులో ఉన్నదని వెల్లడించారు. రిటైర్డ్ ఉద్యోగులు 8 లక్షల వరకు మందులను తీసుకునే అవకాశం కూడా కల్పించామని చెప్పారు. టెర్మినల్ బెనిఫిట్స్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. సింగరేణి పరిధిలోని ఖాళీ స్థలాల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఇండ్ల నిర్మాణం కొరకు స్థల కేటాయింపు అంశాన్ని బోర్డులు మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ సింగరేణి సంస్థని వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులపై అందరిపై ఉందన్నారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ సవాళ్ల మధ్య సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానాల వల్ల రాష్ట్రంలోని బొగ్గు గనులను నేరుగా సింగరేణికి కేటాయించకుండా వేలం నిర్వహిస్తున్నారని, దీనివల్ల ప్రైవేట్ ఏజెన్సీలు రంగ ప్రవేశం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వేలం ప్రక్రియలో పాల్గొనకపోవడం వల్ల సింగరేణి కొన్ని గనులను కోల్పోయిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగరేణిని స్వయంగా వేలంలో పాల్గొనేలా ప్రోత్సహించి కొన్ని బొగ్గు బావులను దక్కించుకునేలా చేశామని వెల్లడించారు.

ప్రస్తుతం మార్కెట్లో సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గు ధర కంటే ప్రైవేట్ సంస్థలు తక్కువ ధరకే బొగ్గును సరఫరా చేస్తున్నాయని, వినియోగదారులు సహజంగానే తక్కువ ధర ఎక్కడ ఉంటే అక్కడ కొనుగోలు చేస్తారని భట్టి వివరించారు. ఈ పరిస్థితి సింగరేణి బొగ్గు అమ్మకాలపై ప్రభావం చూపుతున్నదని అన్నారు. సింగరేణి మనుగడ, కార్మికుల సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన పది రోజుల్లోగా సింగరేణి పరిధిలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు సంస్థ సీఎండీ, డైరెక్టర్లతో ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. కార్మికుల భద్రతకు భరోసా కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం లేదా సింగరేణి సంస్థపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా కేవలం బ్యాంకుల ద్వారానే కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వెల్లడించారు. సింగరేణిలో విజయవంతంగా అమలు చేస్తున్న ఈ కోటి రూపాయల బీమా పథకాన్ని, అదే తరహాలో విద్యుత్ శాఖలోని డిస్కంలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## మార్చి నాటికి భూభారతి కొత్త పోర్టల్

### ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్

### వారం రోజుల్లో మరో 3వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





హైదరాబాద్ :- రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్, సర్వే- ల్యాండ్ రికార్డ్స్ విభాగాలను భూభారతి పోర్టల్‌లో ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని ఈ పోర్టల్‌ను మార్చి నాటికి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు, పారదర్శకంగా ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించామని వెల్లడించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, దేవాదాయ, అటవీ, వక్ఫ్ భూములు తదితర అన్ని వివరాలు కనిపించేలా పోర్టల్‌లో పొందుపరిచామని తెలిపారు. మంగళవారం నాడు నాంపల్లిలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ట్రెస్సా) 2026 డైరీని మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వ పదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థలో ఎదుర్కొన్న సమస్యల నుంచి విముక్తి లభిస్తుందనే నమ్మకంతో తెలంగాణ ప్రజానీకం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదేళ్ల కాలంలో భ్రష్టు పట్టిన రెవెన్యూ వ్యవస్థను ఒక్కో మెట్టు పేర్చుకుంటూ గ్రామ స్థాయి వరకు బలోపేతం చేశామని ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని అయితే ఇవి సరిపోవని ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని మంత్రి గారు అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా సాగుతున్న భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా గడచిన రెండేళ్లలో ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతుల భూములకు సంబంధించి గుండెకాయలాంటి సర్వే విభాగాన్ని పటిష్టపరుస్తున్నామని ఇందులో భాగంగా ఇప్పటికే 3500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం జరిగిందని వారం రోజుల్లో మరో మూడువేల మందిని తీసుకోబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తమ ప్రభుత్వం అర్ధం చేసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల వల్లే కొంత ఆలస్యం జరుగుతుందని ప్రభుత్వం తరపున ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన అన్ని ప్రయోజనాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, గౌతమ్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి, కల్చరల్ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, టిఎన్‌జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస్, జగదీష్, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ , టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని శాసన మండలిలో మర్యాదపూర్వకంగా కలిసి, ప్రపంచ ప్రఖ్యాత మేడారం సమ్మక్క-సారక్క మహా జాతరకు మంత్రి సీతక్క ఆహ్వానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మాట్లాడుతూ.. సమ్మక్క-సారక్క జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ మహా జాతర విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కృషిని ప్రశంసించారు.

## గత పాలకుల అశాస్త్రీయ విభజనను సరిదిద్దుతాం

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్:- రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాక్ష్మయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లను, జిల్లా లను పునర్వ్యవస్థీకరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్వాయి హరీష్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానురీతిలో మొక్కుబడిగా జరిగాయని, దీనివలన ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా తమను పొగిడినవారి కోసం ఒక విధంగా, పొగడని వారికోసం మరో విధంగా, తమ అదృష్టసంఖ్యను ఊహించుకొని అశాక్ష్మయంగా జిల్లాల విభజన చేశారని అన్నారు. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో కొత్త మండలాలు, డివిజన్ల ఆవశ్యకతను కూడా గుర్తించామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో మంత్రి వర్గం చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామని తెలిపారు. దీనికోసం ప్రత్యేకంగా నివేదిక తేప్పించి ఇదే శాసనసభలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజాబలం

7 జనవరి 2026 బుధవారం

# తెగని నీటి పంచాయితీలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి ఇప్పటికే పదేళ్లు దాటుతున్నా, నదీ జలాల వివాదాలు మాత్రం ఇంకా తీరని సమస్యగానే కొనసాగుతున్నాయి. రాష్ట్ర విభజన జరిగి మరో ఆరు నెలల్లో పన్నెండేళ్లు పూర్తవుతున్నా, నీటి పంచాయతీలు మాత్రం కొత్త కొత్త మలుపులు తిరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గోదావరి , కృష్ణా నదీ జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్? తెలంగాణ మధ్య పోరు తీవ్రంగా సాగుతోంది. ఈ వివాదాలు కేవలం సాంకేతిక అంశాలకే పరిమితం కాకుండా, రాజకీయ సెంటిమెంట్‌గా మారడంతో పరిష్కారం మరింత క్లిష్టంగా తయారైంది.రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలు కొత్త నీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టాయి. పెరుగుతున్న జనాభా, సాగునీటి అవసరాలు, తాగునీటి డిమాండ్, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ కలిసి కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి దారితీస్తున్నాయి. అయితే కొత్త ప్రాజెక్టులు కట్టాలంటే నికర జలాలు ఎంత, మిగులు జలాలు ఎంత, సముద్రంలో వృథాగా కలిసే నీరు ఎంత అన్నది స్పష్టంగా తేలాల్సి ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కుదిరిన వాటా నిష్పత్తులను పక్కనపెట్టి తెలంగాణ తనకు ఎక్కువ వాటా కావాలని కోరుతుండగా, గతంలో నిర్ణయించిన విధంగానే నీటి పంపిణీ జరగాలని ఏపీ వాదిస్తోంది.ఏపీ వాదన ప్రకారం, దిగువ రాష్ట్రంగా ఉన్న కారణంగా సముద్రంలో కలిసే వృథా నీటిని వినియోగించుకునే హక్కు తమకుందని చెబుతోంది. అదే ఆధారంగా బనకచర్ల వంటి కొత్త ప్రాజెక్టులను నిర్మించాలని భావిస్తోంది. కానీ తెలంగాణ మాత్రం దీనిని పూర్తిగా తిరస్కరిస్తోంది. తమ రాష్ట్రంలో కూడా ప్రాజెక్టులు నిర్మిస్తే మిగులు నీరు ఎంత ఉందో తేలుతుందని, సముద్రంలో కలిసే నీటిలో కూడా తమ వాటా ఉందని తెలంగాణ అభిప్రాయం.కృష్ణా జలాల విషయానికి వస్తే విభజన తర్వాత ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం వాటా కేటాయించారు. అయితే తెలంగాణ దీనిని అంగీకరించకుండా 50-50 శాతం పంపిణీ కావాలని డిమాండ్ చేస్తోంది. మరోవైపు శ్రీశైలం , నాగార్జున సాగర్ వంటి ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటి వినియోగంపై స్పష్టమైన నియమాలు లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని ఎక్కువగా వినియోగించడం వల్ల ఏపీలో సాగునీటి అవసరాలు దెబ్బతింటున్నాయని ఆరోపణలు ఉన్నాయి.గోదావరి జలాల విషయంలో ఏపీకి 65 శాతం, తెలంగాణకు 35 శాతం వాటాలు నిర్ణయించారు. పోలవరం కారణంగా ముంపు ప్రాంతాలు పెరుగుతాయని తెలంగాణ అభ్యంతరం తెలుపుతుండగా, ఇది జాతీయ ప్రాజెక్ట్ అని కేంద్రం ( ద్వారా నిర్మాణం జరుగుతోందని ఏపీ సమాధానం ఇస్తోంది. బనకచర్ల ప్రాజెక్ట్‌ను నల్లమల సాగర్‌గా పేరు మార్చి కొత్త డీపీఆర్ పంపినా, దానిపైనా అభ్యంతరాలు కొనసాగుతున్నాయి.ఈ వివాదాల మధ్య కోర్టు కేసులు, (గ్రీన్ ట్రిబ్యునల్) స్టేలు కారణంగా ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయి. అంచనా వ్యయాలు పెరుగుతుండగా, రైతులు నీటి హక్కులు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. సెంట్రల్ వాటర్ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో ఏర్పడిన ఈ కమిటీకి రెండు రాష్ట్రాల అధికారులు సభ్యులుగా ఉన్నారు. సాధారణంగా ఏపీ అంటే గులాబీ పార్టీకి నచ్చదు. అలా నచ్చితే ఆ పార్టీకి సెంటిమెంట్ వర్కౌట్ కాదు. అదే సమయంలో టిడిపి అన్న ఆ పార్టీకి పడదు. పడితే మళ్లీ తెలంగాణలో టిడిపి బతికేస్తుంది. అందుకే ఏపీతోపాటు టిడిపిని విపరీతంగా ద్వేషిస్తుంటారు గులాబీ నేతలు. ఈ అంశంపై నైనా మాట్లాడాలి అంటే అది ముందుగా చంద్రబాబు గురించి అయి ఉంటుంది. అంతలా అక్కడ విద్వేషం రెచ్చగొడితే గాని పని జరగదు. అటువంటి గులాబీ పార్టీ ఇప్పుడు చంద్రబాబు సర్కార్ చెప్పింది కరెక్ట్ అని చెబుతోంది. ఏపీ ప్రభుత్వం చెప్పినదానితో ఏకీభవిస్తోంది. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఏపీ ప్రస్తావన వచ్చింది. చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. రాయలసీమలో నిర్మించ తలపెట్టిన పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబుతో మాట్లాడి తానే నిలుపుదల చేయించానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అయితే ఈ ప్రకటనపై మూడు పార్టీల నుంచి అభిప్రాయాలు వచ్చాయి. ముందుగా ఏపీ ప్రభుత్వం ఇది తప్పు అని.. రేవంత్ రెడ్డి చెప్పిన దాంట్లో నిజం లేదని తేల్చేసింది. గులాబీ పార్టీ సైతం ఏపీ ప్రభుత్వం చెప్పిందే నిజం అని పేరు చేసింది. కానీ ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తో చంద్రబాబు చీకటి ఒప్పందం అని ఆరోపిస్తోంది. అయితే ఇప్పుడు పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం గురించి ప్రధానంగా చర్చ నడుస్తోంది.

పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుఅనేది శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కృష్ణా నది వరద నీటిని తరలించేందుకు నిర్మించ తలపెట్టినది. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని ప్రాజెక్టులకు మళ్ళించే ముఖ్యమైన నీటి నియంత్రణ వ్యవస్థ. అయితే జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టును ప్రారంభించారు. కానీ ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఏ అనుమతులు తీసుకోలేదు. దీంతో నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ తో పాటు కేంద్ర సంస్థల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దీంతో 2020లోనే పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు నిలిచిపోయాయి. జగన్ ఈ ప్రాజెక్టు ప్రతిపాదన చేసిన సమయంలోనే తెలంగాణలో అధికార పార్టీగా ఉన్న బిఆర్ఎస్, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అప్పటి కేంద్ర ప్రభుత్వానికి లేఖలు కూడా రాశాయి. అయితే కేవలం రాజకీయ ప్రయోజనాలకు.. తెలంగాణలో తన మిత్రుడు కేసీఆర్ కు లబ్ధి చేకూర్చే విధంగా.. జగన్మోహన్ రెడ్డి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, చిత్తశుద్ధి లేకుండా ఈ పథకాన్ని ప్రారంభించారని అప్పట్లో విమర్శలు వచ్చాయి. 2020 తోనే ఈ ప్రాజెక్టు నిర్మాణం అలానే ఉండిపోయింది.జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని చెప్పడం లేదు. అసలు జగన్ ప్రస్తావన తేవడం లేదు. దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు హరీష్ రావు. ఎక్కడ జగన్మోహన్ రెడ్డి హయాంలో నిలిచిపోయింది అని చెబితే తన మిత్రుడికి పొలిటికల్ డామేజ్ జరుగుతుంది. అన్నింటికీ మించి చంద్రబాబు ప్రస్తావన ఉండదు. అందుకే మధ్య మార్గంలో ఏపీ సర్కార్ అభిప్రాయంతో ఏకీభవిస్తోంది గులాబీ పార్టీ. అయితే అసలు చంద్రబాబుకు సంబంధం లేదు. జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి లేక నిలిపివేసిన ప్రాజెక్టు అది. కానీ అనవసరంగా చంద్రబాబు పేరు తీసుకొచ్చారు రేవంత్ రెడ్డి. తాను ఆపిన ప్రాజెక్టు నిర్మాణం శాపాన్ని చంద్రబాబు పై నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారు జగన్ మోహన్ రెడ్డి. అసలు టిడిపి, చంద్రబాబు గాలిపడని గులాబీ పార్టీ సైతం జగన్కు నష్టం లేకుండా ఆయన పేరు ప్రస్తావించడం లేదు. ఇలా తెలుగు రాష్ట్రాల రాజకీయాలు అన్ని చంద్రబాబు చుట్టూనే తిరుగుతున్నాయి.ఈ కమిటీ నివేదిక ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న ఆశ ఉన్నా, రాజకీయ సెంటిమెంట్లు అడ్డంకిగా మారతాయా అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. ఏదేమైనా కేంద్ర జోక్యంతో అయినా ఈ జల జగడాలకు ముగింపు పడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రుద్రంగి, భీమారంలో నూతన అగ్నిమాపక కేంద్రాలను మంజూరు చేయాలి.

## రుద్రాంగి మండల కేంద్రంలో ఇప్పటికీ అగ్నిమాపక కేంద్రం కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది.

## తెలంగాణ శాసనసభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ నియోజకవర్గంలో ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని ఉద్దేశంతో రుద్రంగి, భీమారం ప్రాంతాలలో నూతన అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలంగాణ శాసనసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నూతన అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రశ్నపై సభలో మాట్లాడిన ఆయన వేములవాడ నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో విస్తరించి ఉందని తెలిపారు. ప్రస్తుతం వేములవాడ పట్టణంలో మాత్రమే అగ్నిమాపక కేంద్రం ఉండగా, రుద్రంగి మండలం వేములవాడకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో పాటు కోరుట్ల కు మరో 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున మద్య ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ సహాయం అందడంలో ఆలస్యం జరుగుతున్నదని సభా దృష్టికి తీసుకువచ్చారు. రుద్రాంగి మండల కేంద్రంలో నూతన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతంతో పాటు మానాల, నిజామాబాద్ జిల్లాల సరిహద్దు గ్రామాలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ఇప్పటికే ప్రభుత్వానికి దరఖాస్తు చేసి, అవసరమైన విధివిధానాలకు సంబంధించిన నివేదికలను కూడా సమర్పించినట్లు తెలిపారు. అదేవిధంగా జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పడిన భీమారం మండలం నుంచి కోరుట్ల కు దూరం ఎక్కువగా ఉండడంతో, అక్కడ అగ్నిమాపక కేంద్ర మంజూరు చేస్తే ఆ ప్రాంత ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో రుద్రంగి, భీమారం ప్రాంతాల్లో నూతనంగా అగ్నిమాపక కేంద్రాలు మంజూరు చేసి ఏర్పాటు చేయాలని మంత్రివర్గ సభ్యులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# మిత్రుడు మోడీకి 1500 కోట్ల భవనం

ముంబై, జనవరి 6, (న్యూస్ పల్స్)రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ తన అత్యంత నమ్మకస్తుడు, చిన్ననాటి మిత్రుడు మనోజ్ మోదీ కి ముంబైలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో 22 అంతస్తుల విలాసవంతమైన భవనాన్ని బహుమతిగా ఇచ్చారు. ఆయన చాలా కాలంగా రిలయన్స్ లోనే పని చేస్తున్నారు. సుమారు రూ. 1,500 కోట్ల విలువైన ఈ భవనం భారత కార్పొరేట్ చరిత్రలోనే ఒక ఉద్యోగికి అందిన అత్యంత ఖరీదైన కానుకగా నిలిచింది.మనోజ్ మోదీని రిలయన్స్ సామ్రాజ్యంలో ముకేశ్ అంబానీ కుడి భుజంగా పిలుస్తారు. వీరిద్దరూ ముంబైలోని యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో కలిసి చదువుకున్నప్పటి నుండి ప్రాణ స్నేహితులు. 1980లలో ధీరూభాయ్ అంబానీ హయాంలోనే రిలయన్స్‌లో చేరిన మనోజ్ మోదీ, అప్పటి నుండి ముకేశ్‌తోనే ఉంటూ కంపెనీ తీసుకున్న ప్రతి పెద్ద నిర్ణయంలోనూ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆయన రిలయన్స్ రిటైల్ మరియు జియో బోర్డులలో డైరెక్టర్‌గా ఉన్నారు.ముకేశ్ అంబానీ బహుమతిగా ఇచ్చిన ఈ భవనానికి బృందావన్ అని పేరు పెట్టారు. ఇది దక్షిణ ముంబైలోని అత్యంత ఖరీదైన నేపియన్ సీ రోడ్ లో ఉంది. మొత్తం 1.7 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఈ భవనంలో ఒక్కో అంతస్తు వైశాల్యం సుమారు 8,000 చదరపు అడుగులు. ఈ ప్రాంతంలో ఆస్తుల ధరలు చదరపు అడుగుకు రూ. 45,000 నుండి రూ. 70,000 వరకు పలుకుతున్నాయి.ఈ 22 అంతస్తుల భవనంలో మొదటి 7 అంతస్తులు కేవలం కార్ పార్కింగ్ కోసమే కేటాయించారు. 8, 9, 10 అంతస్తులలో స్విమ్మింగ్ పూల్, జిమ్, స్పాతో పాటు 50 మంది కూర్చునే సామర్థ్యం ఉన్న అత్యాధునిక సినిమా థియేటర్ ఉన్నాయి. 19 నుండి 21వ అంతస్తు వరకు మనోజ్ మోదీ నివాసం ఉండగా, మిగిలిన అంతస్తులను ఆయన కుమార్తెలు , వారి కుటుంబాల కోసం కేటాయించారు. ఇందులోని ఫర్నిచర్‌ను ప్రత్యేకంగా ఇటలీ నుండి తెప్పించారు. రిలయన్స్ గ్రూప్ సాధించిన అనేక చారిత్రాత్మక విజయాల వెనుక మనోజ్ మోదీ మేధస్సు ఉంది. ముఖ్యంగా 2020లో లాక్‌డౌన్ సమయంలో ఫేస్‌బుక్ తో కుదిరిన సుమారు రూ. 43,000 కోట్ల ఒప్పందంలో ఆయనే ప్రధాన పాత్ర పోషించారు. అలాగే జియో లాంచ్, రిలయన్స్ రిటైల్ విస్తరణ వంటి మెగా ప్రాజెక్టులను ఆయనే స్వయంగా పర్యవేక్షించారు. ముకేశ్ అంబానీకి అత్యంత సన్నిహితంగా ఉంటూ, మూడు తరాల అంబానీలతో ధీరూభాయ్, ముకేశ్, ఇప్పుడు ఆకాశ్/ఈశా పనిచేసిన ఆయన విధేయతకు దక్కిన గుర్తింపుగా ఈ భవనాన్ని భావిస్తారు. ఇంతటి భారీ ఆస్తికి యజమాని అయినప్పటికీ, మనోజ్ మోదీ చాలా నిరాడంబరంగా ఉంటారు. ఆయన సోషల్ మీడియాకు దూరంగా ఉంటారు. ప్రచారాన్ని అస్సలు ఇష్టపడరు. రిలయన్స్ ఏ డీల్ చేసినా తెర వెనుక ఉండి నడిపించే వ్యూహకర్తగా ఆయనకు పేరుంది.

# నేను నిజాయితీపరుడిని: నికోలస్ మదురో

న్యూఢిల్లీ, జనవరి 6, (న్యూస్ పల్స్) వెనిజులా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సోమవారం ఫెడరల్ కోర్టులో డ్రగ్స్ స్మగ్లింగ్ సహా పలు తీవ్ర ఆరోపణలపై తమను తాము నిర్దోషులుగా ప్రకటించుకున్నారు. తాను ఇంకా వెనిజులా అధ్యక్షుడినేనని న్యాయమూర్తి ముందు మదురో చెప్పారు. నికోలస్ మదురో, అతని భార్య సుమారు 30 నిమిషాలు జరిగిన విచారణ తర్వాత కోర్టు నుండి మదురో దంపతులు బయటకు వచ్చారు. ఈ కేసు తదుపరి విచారణ మార్చి 17, 2026న ఉదయం 11 గంటలకు జరుగుతుంది.అమెరికా సైనిక దాడి జరిగిన రెండు రోజుల తర్వాత నికోలస్ మదురో కోర్టులో హాజరయ్యారు. రాజధాని కారకాస్‌లో అమెరికా సైన్యం మదురోతో పాటు ఆయన భార్యను అరెస్టు చేశారు. మదురో న్యాయమూర్తి ముందు తనను తాను వెనిజులా అధ్యక్షుడుగా ప్రకటించుకుని, తనను కిడ్నాప్ చేశారని చెప్పారు. నార్కో-టెర్రరిజం, కోకెయిన్ దిగుమతి కుట్ర సహా ఆరోపణలపై న్యాయమూర్తి అల్విన్ కె. హెల్లర్‌స్టీన్‌ను ప్రశ్నించినప్పుడు, మదురో.. నేను నిజాయితీపరుడిని. నన్ను వెనిజులాలోని కారకాస్‌లో నా ఇంటి నుండి అరెస్టు చేశారు అని చెప్పారు.మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా తమను తాము పూర్తిగా నిర్దోషులుగా ప్రకటించుకున్నారు. కోర్టు నుండి బయటకు వచ్చాక 'నేను యుద్ధ ఖైదీని' అని చెప్పారు. మదురో న్యాయవాది దీనిని సైనిక అపహరణగా పేర్కొంటూ చట్ట ఉల్లంఘన అన్నారు. ఇలాంటి వాదనను ఒక నిందితుడు ముందుకు తీసుకురావడం ఇదే మొదటిసారి కాదు. మూడు దశాబ్దాలకు పైగా క్రితం, పనామాకు చెందిన మాన్యుయెల్ నోరిగా, అమెరికా పనామాపై దాడి చేసి, తనను విదేశాలలో అరెస్టు చేయడం ద్వారా అంతర్జాతీయ చట్టాన్ని, చట్టపరమైన ప్రక్రియ హక్కులను ఉల్లంఘించిందని ఆరోపించారు. అప్పుడు కోర్టు పనామాపై దాడి చట్టబద్ధతను పరిశీలించడానికి నిరాకరించింది.అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వెనిజులాపై అమెరికా నియంత్రణ ఉందని, తాత్కాలిక అధ్యక్షుడు తమకు సహకరించాలని లేదా భారీ మూల్యం చెల్లించుకోవాలని హెచ్చరించారు. మదురో పాలనలో ఉపాధ్యక్షురాలిగా పనిచేసిన డెల్సీ రోడ్రిగ్జ్, అమెరికా ప్రభుత్వానికి సహకరించాలని ఆహ్వానించి, వెనిజులాకు శాంతి, అభివృద్ధి, సార్వభౌమాధికారం, భవిష్యత్తుకు హక్కులు ఉన్నాయని చెప్పారు.

కోర్టులో హాజరు ముగింపులో మదురో గుంపు వైపు చేయి ఊపి అభివాదం చేశారు. ఆ తర్వాత అక్కడ నిలబడిన ఒక వ్యక్తి అతని వద్దకు వచ్చాడు. ఆ వ్యక్తి మదురోతో, 'మీరు వెనిజులా తరపున మూల్యం చెల్లించాల్సి ఉంటుంది' అన్నారు. దీనికి ప్రతిస్పందనగా మదురో, 'దేవుని దయతో నేను ఈ చెర నుంచి విముక్తి పొందుతాను. నేను ఏ తప్పు చేయలేదు. నేను అమాయకుడ్ని' అని చెప్పారు.

## దమ్ముంటే నన్ను పట్టుకో ట్రంప్ కు కొలంబియా అధ్యక్షుడు వార్నింగ్

వాషింగ్టన్, బొగొటా మధ్య ఉద్రిక్తతలు శరవేగంగా పెరుగుతున్నాయి. వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఇప్పుడు కొలంబియా వంతు వచ్చిందన్నట్లుగా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర వ్యాఖ్యలకు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఏకంగా "నన్ను వచ్చి పట్టుకో. నేను ఇక్కడే ఎదురుచూస్తున్నా" అంటూ బహిరంగ సవాల్ విసిరారు.గత వారాంతంలో మదురో అరెస్ట్‌ను ఓ పెద్ద విజయంగా అభివర్ణించిన ట్రంప్, ఇప్పుడు తన దృష్టిని కొలంబియా వైపు మళ్లించారు. కొలంబియా కూడా 'చాలా అనారోగ్యంతో' ఉందని, 'కొకైన్ తయారుచేసి అమెరికాకు అమ్మే ఓ అనారోగ్యకర వ్యక్తి' దేశాన్ని నడిపిస్తున్నారని పెట్రోను ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు. "అతనికి కొకైన్ మిల్లులు, ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇదంతా ఎక్కువ కాలం సాగదు" అని ట్రంప్ హెచ్చరించారు. కొలంబియాలో కూడా అమెరికా ఆపరేషన్ ఉంటుందా? అని విలేకరులు అడగ్గా, "నాకు ఇది మంచి ఆలోచనలాగే ఉంది" అని బదులిచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలపై సోమవారం పెట్రో 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఘాటుగా స్పందించారు. మరోవైపు కొలంబియా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. చర్చలు, సహకారం, పరస్పర గౌరవం ఆధారంగా ఇతర దేశాలతో సంబంధాలు కోరుకుంటున్నట్లు తెలిపింది.యాక్సియోస్ కథనం ప్రకారం ఈ పరిణామాలపై వైట్‌హౌస్ ప్రతినిధి అన్నా కెల్లీ స్పందించారు. ఈ ప్రాంతంలో అమెరికా పట్టు బిగించి, వలసలను, డ్రగ్స్ ప్రవాహాన్ని అరికట్టే భద్రతా ప్రణాళికలో ఈ చర్యలు భాగమేనని తెలిపారు. "ప్రతి ఏటా వేలాది మంది అమెరికన్ల మరణానికి కారణమవుతున్న మాదకద్రవ్యాల నుంచి మాతృభూమిని రక్షించుకోవడానికి అధ్యక్షుడి వద్ద అనేక మార్గాలున్నాయి" అని ఆమె పేర్కొన్నారు.గత అక్టోబర్‌లోనే డ్రగ్స్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణలతో ట్రంప్... పెట్రో, ఆయన కుటుంబంపై ఆంక్షలు విధించారు. అయితే పెట్రో ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారు. తన హయాంలో 'ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద కొకైన్ స్వాధీనం' జరిగిందని స్పష్టం చేస్తున్నారు. వెనిజువెలాలో జరిగిన ఆపరేషన్ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు కొలంబియాలో కూడా అలాంటి పరిస్థితి వస్తుందేమోనన్న ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

## విజయ్ కు నోటీసులు

చెన్నై, జనవరి 6, (న్యూస్ పల్స్ తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి 'తమిళ వెట్రి కళగం'అధినేత, నటుడు విజయ్‌కు సిబిఐ షాక్ ఇచ్చింది. గత సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోవడం తెలిసిందేనటుడు విజయ్ సభకు ఆలస్యంగా రావడంతో జనాలు అధికంగా పోగవడంతో తొక్కిసలాట జరిగిందని, సరైన నీటి సదుపాయం లేక చాలా మంది డీహైడ్రేషన్‌కు గురై మరణించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో జనవరి 12వ తేదీన ఢిల్లీలోని తమ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని విజయ్‌కు సిబిఐ సమన్లు జారీ చేసింది. కరూర్ ఘటనపై నటుడు విజయ్‌కి నోటీసులు జారీ కావడం తమిళ రాజకీయాల్లో సంచలనంగా మారిందిఈ కేసు విచారణను సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక బృందం పర్యవేక్షిస్తోంది. రిటైర్డ్ జడ్జి అజయ్ రస్తోగి నేతృత్వంలో సీనియర్ ఐపీఎస్ అధికారులు సుమిత్ చరణ్, సోనల్ మిశ్రా ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఇప్పటికే కరూర్ ఎస్పీ సహా పలువురు పోలీసు అధికారులను, బాధిత కుటుంబాలను సిబిఐ విచారించింది. సభ నిర్వహణలో పోలీసుల భద్రతా లోపాలు ఉన్నాయా లేదా పార్టీ నిర్వాహకుల ప్రణాళికా లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే కోణంలో అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు.గతంలో కరూర్ సంఘటనకు సంబంధించి టీవీకే పార్టీ కార్యనిర్వాహకులు ఎన్. ఆనంద్, అధవ్ అర్జున, సిటీఆర్ నిర్మల్ కుమార్ లను సిబిఐ విచారించగా, తాజాగా విజయ్ ను విచారణకు హాజరు కావాలని సమన్లు ??జారీ చేసింది. తన చివరి సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, త్వరలో పూర్తి స్థాయి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వనున్న విజయ్ కి అప్పుడే తలనొప్పులు మొదలయ్యాయని దళపతి ఫ్యాన్స్ అంటున్నారు. కరూర్ తొక్కిసలాట సంఘటనలో ఢిల్లీ, కరూర్ లలో ఏకకాలంలో సిబిఐ దర్యాప్తు జరుగుతోంది.తమిళనాడు టీవీకే పార్టీ అధినేత విజయ్ కరూర్ లో నిర్వహించిన ప్రచారంలో గత ఏడాది సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41 మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు చనిపోయారు. ఈ ఘటన అప్పట్లో కలకలం రేపింది. అధికార పార్టీ డీఎంకే పవర్ కట్ చేయడం ద్వారా కార్నర్ మీటింగ్ కు హాజరైన వారి మధ్య తోపులాట జరిగి తొక్కిసలాటకు దారితీసిందని టీవీకే పార్టీ నేతలు, విజయ్ ఆరోపించారు. అయితే మీటింగ్ స్థలంలో కరెంట్ కట్ చేయాలని టీవీకే పార్టీ చెప్పిందని డీఎంకే నుంచి కౌంటర్ రావడం తెలిసిందే. ఈ ప్రమాదం పోలీసుల భద్రత లేకపోవడం వల్ల జరిగిందా లేదా టీవీకే నేతలు కార్యక్రమ నిర్వహణలో లోపం వల్ల తొక్కిసలాట జరిగిందా అని సీబీఐ దర్యాప్తు చేపట్టింది.

# తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ



ఈ గౌరవనీయ సభ ముందు ప్రవేశపెడుతున్న పేపర్, కేవలం ప్రభుత్వ నివేదిక కాదు, రాజకీయ ప్రణాళికా పేపర్ అంతకన్నా కాదు అని డిప్యూటీ సీఎం తెలిపారు ఇది మన పిల్లల భవిష్యత్తుకు ఒక దిశా నిర్దేశం(విజన్ డాక్యుమెంట్), దీని పేరుcతెలంగాణ రైజింగ్ 2047c. గత కొన్ని వారాలుగా, పెట్టుబడిదారుల సదస్సులలో, ప్రణాళికా బోర్డులలో ఈ విజన్ డాక్యుమెంట్ గురించి మాట్లాడే అవకాశం తనకు లభించింది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థికశాస్త్ర విద్యార్థిగా తాను ::ఉత్పాదకత అంతరం:: గురించి మాట్లాడాను. ప్రపంచ సమాజానికి ఆతిథ్యమిచ్చే వ్యక్తిగా మన ::తెలంగాణ ఆతిథ్యం:: గురించి తాను మాట్లాడాను అని తెలిపారు. కానీ ఈ రోజు, ప్రజల నమ్మకానికి సంరక్షకుడిగా మన ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో నేను మాట్లాడుతున్నాను,మనం ఒక కీలకమైన మలుపు వద్ద నిలబడి ఉన్నాము అని తెలిపారు. చారిత్రాత్మకంగా, 1991 నుండి ప్రతి దశాబ్దంలో మన ప్రాంతం యొక్క స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (GSDP) రెట్టింపు అయింది. ఈ రోజు మనం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్నాము. కానీ తనను వెంటాడుతున్న, ఈ సభలోని ప్రతి సభ్యుడిని వెంటాడాల్సిన ప్రశ్న ఏమిటంటే? తర్వాత ఏమి జరుగుతుంది?మనం ఏమీ చేయకపోతే ..మనం ::యథావిధిగా:: కొనసాగితే 2047 నాటికి మనం సహజంగానే 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. అది గౌరవప్రదంగానే అనిపిస్తుంది. కానీ ఈ రాష్ట్రంలోని ప్రతి రైతును, ప్రతి దళితుడిని, ప్రతి గిరిజనుడిని మరియు ప్రతి మహిళను అభివృద్ధిలోకి తీసుకురావడానికి అది సరిపోదు అన్నారు.ఆ 1.2 ట్రిలియన్ డాలర్ల సహజ వృద్ధికి మరియు మనం ఆశించే 3 ట్రిలియన్ డాలర్ల గమ్యానికి మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి, మనకు గతం నుండి ఒక నిర్మాణాత్మక విరామం అవసరం అన్నారు. ఈ పేపర్ ఆ విరామం యొక్క విధానాలను వివరిస్తుంది అని తెలిపారు. ఈ దార్శనికత వ్యక్తిగత వృద్ధి నమూనా యొక్క కఠినమైన సూత్రాలపై ఆధారపడి ఉంది, ఈ లక్ష్యాన్ని సాధించడానికి, మనం కేవలం ఎక్కువ మంది కార్మికులను చేర్చితే సరిపోదని ఇది చెబుతుంది అని వివరించారు. మనకు ఒక ::ఉత్పాదకత షాక్:: అవసరం, మేము మాకు ఒక కఠినమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము, మా పెట్టుబడి రేటును GSDPలో 52 కి పెంచడం. దీని కోసం మనం మూలధనాన్ని నియంత్రించే రాష్ట్రం నుండి దానిని ఉత్ప్రేరకపరిచే రాష్ట్రంగా మారాలి అని తెలిపారు. దేశీయ పొదుపులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మరియు మొదటిసారిగా, మా స్టార్టప్‌ల కోసం ఆవిష్కరణలలోని నష్టాన్ని తగ్గించడానికి ఒక ప్రత్యేక ఫండ్ ఆఫ్ ఫండ్స్ మిశ్రమం ద్వారా మేము దీనిని సమీకరిస్తున్నాము అని డిప్యూటీ సీఎం వివరించారు. క్యూర్ - ప్యూర్ - రేర్: చాలా కాలంగా, భారతదేశంలో అభివృద్ధి అంటే ::నిర్లక్ష్య సముద్రంలో శ్రేష్ఠత ద్వీపాలు:: అని అర్థం. హైదరాబాద్ అభివృద్ధి చెందుతుండగా, మారుమూల జిల్లాలు పైనుండి కిందకు వచ్చే ఆర్థిక ప్రయోజనాల కోసం ఎదురుచూడటం మనం చూస్తున్నాము. ఈ పత్రం ఆ నమూనాను పక్కకు పెడుతుంది అన్నారు. మేము రాష్ట్రానికి కొత్త ప్రాదేశిక భౌగోళిక శాస్త్రన్ని పరిచయం చేస్తున్నాము I CURE (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ): ORR లోపల, మేము నికర-జీరో, సేవల ఆధారిత మహానగరాన్ని నిర్మిస్తాము అన్నారు. ఇక్కడ 30,000 ఎకరాల అద్భుతం అయిన భారత్ ఫ్యూచర్ సిటీ ఉంది, ఇది ఏఐ నగరం మరియు ఆరోగ్య నగరాన్ని కలిగి ఉంటుంది అన్నారు.I PURE (పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ): ORR మరియు రీజినల్ రింగ్ రోడ్ మధ్య, మేము తయారీ ఇంజిన్‌ను నిర్మిస్తాము. ఇక్కడే కర్మాగారాలు, లాజిస్టిక్స్ హబ్‌లు మరియు బ్లూ-కాలర్ ఉద్యోగాలు వృద్ధి చెందుతాయి అన్నారు.I RARE (రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ): రీజినల్ రింగ్ రోడ్ దాటి, వ్యవసాయాన్ని జీవనాధార కార్యకలాపంగా పరిగణించడం మానేస్తాము, మేము దానిని అధిక-విలువైన బయో-ఎకానమీగా పరిగణిస్తాము, ఆహార ప్రాసెసింగ్ మరియు పర్యావరణ-పర్యాటక రంగంపై దృష్టి సారిస్తాము అన్నారు. తెలంగాణలో ఎక్కడ ఒక బిడ్డ జన్మించినా, అవి ప్రపంచ ఆర్థిక కేంద్రానికి 180 నిమిషాలలోపు ఉంటాయి అన్నారు.మానవ మూలధనం: జర్మన్ మోడల్, భవనాలు దేశాలను నిర్మించవు, ప్రజలు అలా చేస్తారు. పరిశ్రమ నిరంతరం తమకు ఉద్యోగాలు ఉన్నాయని చెబుతుంది, కానీ మన యువతకు ఆ ప్రత్యేక నైపుణ్యాలు లేవు. ఈ పత్రం ఒక సమూల మార్పును ప్రతిపాదిస్తోంది అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయంతో, మేము జర్మన్ డ్యూయల్-సిస్టమ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్‌ను అవలంబిస్తున్నాము అన్నారు . విద్యార్థులు తరగతి గదుల్లో కూర్చోవడం మాత్రమే కాదు వారు 3 నుండి 4 రోజులు షాప్ ఫ్లోర్‌లో మరియు 1 నుండి 2 రోజులు తరగతిలో గడుపుతారు. మేము ::డిగ్రీలు:: నుండి ::కాంపిటెన్సీ::కి మారుతున్నాము అని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంకా, ఆరోగ్య ఖర్చును GSDPలో 8 కి పెంచడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఎందుకంటే అనారోగ్య శ్రామిక శక్తి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థను నిర్మించదు అన్నారు. ఈ పత్రం యొక్క ప్రధాన ఉద్దేశం కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా మార్చడం. మేము స్వయం సహాయక బృందాలకు రుణాలు ఇవ్వడం మాత్రమే కాదు; మేము ఆ సంఘాలను కార్పొరేట్ సంస్థలుగా మారుస్తున్నాము అన్నారు. వారికి వ్యక్తిగత క్రెడిట్ స్కోర్‌లను అందించడానికి మేము వారి తిరిగి చెల్లింపు చరిత్రను డిజిటలైజ్ చేస్తున్నాము, మారుమూల గ్రామంలోని ఒక మహిళ బంజారా హిల్స్‌లోని వ్యాపారవేత్త లాగా మూలధనాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుంది అన్నారు. సబ్సిడీ ద్వారా కాకుండా, ఎంటర్‌ప్రైజ్ ద్వారా కోటి మంది మహిళలు లధికారులు కావాలని మేము కోరుకుంటున్నాము అన్నారు.2047 విజన్ డాక్యుమెంట్ పై చర్చించడానికి ప్రతిపక్ష సభ్యులను, నా సహచరులను ఆహ్వానిస్తున్నాను. మీరు ఆలోచన చేయండి, విశ్లేషించండి, మెరుగైన సూచనలు సలహాలు ఇవ్వండి అన్నారు. తాను గ్లోబల్ సమ్మిట్ లో చెప్పినట్టుగా ఇది ఒక స్థిరమైన ప్రభుత్వ ఉత్తర్వు కాదు, ఇది ఒక సజీవ వేదిక అన్నారు.2014లో, శ్రీమతి సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో, మనం రాజకీయ తెలంగాణ కలను సాకారం చేసుకున్నాము. 2024లో, సంపన్న తెలంగాణ కోసం మనం ఒప్పందంపై సంతకం చేద్దాం.ముందుకు సాగుదాం అన్నారు.

**2047కు**
**మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదగడమే లక్ష్యం**
**రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాట పట్టించడమే ధ్యేయం**
**మహిళా సంఘాలను కార్పోరేట్ సంస్థలుగా తీర్చిదిద్దుతున్నాం**

# మెదక్ అభివృద్ధియే ఎమ్మెల్యే విజన్

**ఎమ్మెల్యే విజ్ఞప్తి కి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన**
**మున్సిపాలిటీకి రూ 84.24 కోట్ల రిలీజ్ చేసిన సీఎం**
**రెండు మూడు రోజుల్లో జీవో రిలీజ్**
**గత పాలకులు అభివృద్ధి పేరిట కాగితాలే ఇచ్చారు**
**మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషిచేస్తున్నారు**
**మెదక్ ను ఏడ్యూకేషన్ హాబ్ గా తీర్చిదిద్దుతాం**
**సీఎం రేవంత్, ఎమ్మెల్యే రోహిత్ రావు లకు కృతజ్ఞతలు స్పష్టం చేసిన కాంగ్రెస్ నేతలు**



మెదక్ మెదక్ నియోజకవర్గ అభివృద్ధియే ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విజన్ అని,ఎమ్మెల్యే కృషి తో మెదక్ పట్టణాన్ని సుందరనందన వనంగా తీర్చిదిద్దుతామని మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తెలిపారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో వారు మాట్లాడారు. యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి మెదక్ అభివృద్ధి కి నిధులు కోరరాని, సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి రూ 84.24కోట్లు రిలీజ్ చేశారని, రెండు మూడు రోజుల్లో జీవో వస్తుందని త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు గత సర్కార్ అప్పులు చేసినప్పటికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలిపారు.మెదక్ ను సుందర నందన వనంగా తీర్చిడిద్దడమే ఎమ్మెల్యే సంకల్పమన్నారు.మెదక్ అభివృద్ధి విషయంలో లో ఏలాంటి రాజీలేదన్నారు గత పాలకులు పిట్లం చెరువు ను మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఎక్కడిపనులు అక్కడే ఆపేసి వెళ్లిపోయారని విమర్శించారు.పట్టణంలో కల్వర్టులు నిర్మించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమాయ్యారన్నారు.అభివృద్ధి పేరిట గత సర్కార్ కాగితాలు మాత్రమే రిలీజ్ చేసిందని, తాము మాటల్లో కాదు చేతల్లో పనులు చేసి చూపిస్తున్నామన్నారు.సీఎం మంజూరు చేసిన రూ 84.24 కోట్లు తోప్రతి వార్డులో రూ 2 కోట్ల తో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు.సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా అప్పగించినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి మొక్కవోని దైర్యంతో ముందుకు సాగుతూ తెలంగాణ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు.గత పదేండ్ల లో పాలించిన పాలకులు మెదక్ అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మెదక్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు.మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కి పెద్ద మొత్తంలో నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే సఫలికృతులయ్యారని కొనియాడారు.కొత్తగా మెదక్ లో మున్సిపల్ షాపింగ్ కాశీప్లెక్స్ ను నిర్మిస్తామన్నారు.మెదక్ పట్టణానికి ఎన్ని నిదులైన ఇవ్వడానికి సీఎం సిద్ధంగా ఉన్నారని,ఎమ్మెల్యే నిధుల కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.మెదక్ లో రెండు కేబుల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.వ్యాపార రంగాన్ని ఎంకరేజ్ చేస్తున్నామని, తద్వారా మెదక్ లో షాపింగ్ మాల్స్ వెలుస్తున్నాయన్నారు.మెదక్ ను ఏడ్యూకేషన్ హాబ్ గా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు కంకణబద్దులై ఉన్నారని తెలిపారు.పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయాంటే ఎమ్మెల్యే కృషి ఉందన్నారు.ఇంకా ఎన్నో షాపింగ్ మాల్స్ వచ్చేందుకు రెడీగా ఉన్నాయన్నారు.రూ 33కోట్లతో చర్చిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రూ 50 కోట్లతో పట్టణంలోని ఆయా వార్డుల్లో పనులు జరుగుతున్నాయన్నారు.ఏడుపాయాల్లో ను అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారుమున్సిపల్ ఏర్పాటు నుంచి ఇంత పెద్ద నిధులు రావడం మొదటి సారి అని తెలిపారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతా రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరి ఆంజనేయులు, ముత్యం గౌడ్,బొజ్జ పవన్ తాహేర్ ఆలీ, గాడి రమేష్, దయా సాగర్, నితీష్, ఉమర్,దేవులా, ప్రవీణ్, నాగరాజు,అమిర్, బాలరాజ్ యాదవ్, స్వరూప, చింతల శ్రీను, ముజాంబిల్, మైసన్ తదితరులు ఉన్నారు.

# వీబీ- జీ రామ్ జీ చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తి రక్షణ

## ఎన్ఐఆర్‌డీపీఆర్ డీజీ డాక్టర్ నరేంద్ర కుమార్




పాత ఎంజీఎన్ఆర్జీఏ చట్టాన్ని 'వీబీ- జీ రామ్ జీ' చట్టం నీరుగార్చడం లేదు.. మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేపట్టిన దిద్దుబాటు చర్య ఇది: ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్

తప్పుడు సమాచారాన్ని అరికట్టడం లక్ష్యంగా.. 'వీబీ- జీ రామ్ జీ' చట్టంపై పీఐబీ ఆధ్వర్యంలో వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ).. ::వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్(గ్రామీణ):: చట్టంపై హైదరాబాద్‌లోని ఐసీఏఆర్- జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థలో మంగళవారం వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్‌ను నిర్వహించింది. పాత్రికేయులకు అవగాహన కల్పించడం, ప్రతిపాదిత చట్టంపై వస్తున్న అసత్య సమాచారాన్ని అరికట్టడంలక్ష్యంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించారు. జాతీయ గ్రామీణాభివృద్ధి- పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్‌డీపీఆర్) డైరెక్టర్ జనరల్, ఐఏఎస్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ఎన్ఏఏఆర్ఎం తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

పాత్రికేయులనుద్దేశించి డాక్టర్ జి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... 'వికసిత భారత్'గా ఎదగాలన్న దేశ ఆకాంక్షలకు అనుగుణంగా.. 2047 నాటికి ఆ లక్ష్యాన్ని చేరుకునేలా ఓ స్పష్టమైన ప్రణాళికను వీబీ- జీ రామ్ జీ చట్టం అందిస్తుందన్నారు.

"జాతీయ అభివృద్ధి ప్రాధాన్యాలతో గ్రామ పంచాయతీలను అనుసంధానించడం ద్వారా.. ఉపాధి కల్పనలోనూ, సుస్థిర - సమ్మిళిత గ్రామీణాభివృద్ధిలోనూ వీబీ- జీ రామ్ జీ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన అన్నారు. కనీస వేతనాలు తగ్గుతాయన్న ఆందోళనలను డాక్టర్ నరేంద్ర కుమార్ తోసిపుచ్చారు. కొత్త చట్టం కింద కనీస వేతనాలకు పూర్తి స్థాయి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, గ్రామ స్థాయిలో ప్రాథమిక సదుపాయాలను అందించడం వీబీ- జీ రామ్ జీ చట్టం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుందన్నారు.

సంస్థాగత సంస్కరణలను ప్రస్తావిస్తూ, మూడు అంచెల్లోనూ ఉన్న పంచాయతీ రాజ్ సంస్థల అధికారిక భాగస్వామ్యం ద్వారా ఈ చట్టం వికేంద్రీకృత ప్రణాళిక, పర్యవేక్షణలను బలోపేతం చేస్తుందని డాక్టర్ జి. నరేంద్ర కుమార్ అన్నారు. పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం లక్ష్యంగా.. ఈ చట్టం జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు. నిబంధనల ఆధారంగా రాష్ట్రాలకు కేటాయింపు పద్ధతిని కూడా ఈ విధానం ప్రవేశపెడుతోందనీ, దీంతో నిధుల కేటాయింపుల్లో స్పష్టత పెరగడమే కాకుండా, కేంద్రం - రాష్ట్రాల మధ్య 'సహకార సమాఖ్య' స్ఫూర్తి మరింత బలపడుతుందనీ అన్నారు.

కార్మిక సమస్యలపై డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ, భారత్ నేడు వ్యవసాయ రంగంలో శ్రామికుల కొరతను ఎదుర్కొంటోందని తెలిపారు. వ్యవసాయం, అనుబంధ గ్రామీణ కార్యకలాపాల్లో కార్మికులను తిరిగి భాగస్వాములను చేయడం ద్వారా.. కొత్త చట్టం ఈ సమస్యను పరిష్కరిస్తుందన్నారు.

కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణకాంత్ స్పష్టం చేశారు. వీబీ- జీ రామ్ జీ చట్టంపై తప్పుడు సమాచారం ప్రజల్లోకి వెళ్లకుండా చూసేందుకు ప్రత్యేకంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని మీడియా ప్రతినిధులను కోరారు.

కొత్త చట్టం వీబీ- జీ రామ్ జీని ప్రవేశపెట్టడమంటే పాత చట్టాన్ని నీరుగార్చడం కాదని ఎన్ఐఆర్‌డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్ వ్యాఖ్యానించారు. ఎంజీఎన్ఆర్జీఏ చట్టానికి సవరణలు చేయాల్సిన ఆవశ్యకతను ప్రొఫెసర్ ప్రముఖంగా ప్రస్తావించారు. మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేసుకున్న దిద్దుబాటు చర్యగా దీనిని అభివర్ణించారు.

వివిధ పత్రికలు, చానళ్లకు చెందిన జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఎన్ఏఏఆర్ఎం సీనియర్ అధికారులు, పీఐబీ మీడియా, కమ్యూనికేషన్ అధికారి వి. గాయత్రి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మారుతున్న సమీకరణాలు

విశాఖపట్టణం, జనవరి 6,ఉత్తరాంధ్రలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. ఎయిర్పోర్ట్లో ట్రయల్ రన్ కూడా పూర్తయింది. జూన్ లో విమానాశ్రయాన్ని ప్రారంభించి.. జూలై నుంచి విమాన రాకపోకలు మొదలయ్యేలా చూడనున్నారు. ఎయిర్పోర్ట్ తో ఉత్తరాంధ్ర స్వరూపమే మారనుంది. అయితే ఇప్పుడు ఏపీలోనే భోగాపురం నియోజకవర్గం ఎంతో ప్రాధాన్యత కలిగిన రాజకీయ ప్రాంతం. అందుకే అక్కడ పట్టు కోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నాలు చేస్తాయి. ప్రస్తుతం ఇక్కడ జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఈ స్థానం టిడిపి తీసుకుంటుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. భోగాపురం లాంటి ప్రాంతంలో అధికార పార్టీ ముద్రగా చూపాలన్నది టిడిపి నుంచి వస్తున్న అభిప్రాయం. పైగా ఈ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయిలో పట్టున్న ప్రాంతం. అందుకే వచ్చే ఎన్నికల్లో జనసేన ను తప్పించి.. తిరిగి టిడిపికి ఈ స్థానం కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది.భోగాపురం ఎయిర్పోర్ట్ కు అనుబంధంగా పర్యాటక ప్రాజెక్టులు సైతం రానున్నాయి. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 500 ఎకరాల భూమిని రిజర్వు కూడా చేసింది. మొన్నటి ఎన్నికల్లో నెల్లిమర్ల నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించారు. అయితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ బలంగా ఉంది. కానీ రాష్ట్రస్థాయిలో కుదిరిన పొత్తుల వల్ల ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించాల్సి వచ్చింది. అయితే భోగాపురం ఎయిర్పోర్ట్ తో ఉత్తరాంధ్ర కేంద్రంగా ఈ నియోజకవర్గం మారనుంది. అందుకే ఎంత మాత్రం ఈ నియోజకవర్గాన్ని వదిలి పెట్టేందుకు తెలుగుదేశం పార్టీ అంగీకరించదన్న టాక్ నడుస్తోంది. పైగా జనసేన ఎమ్మెల్యే పై అనేక రకాల ఆరోపణలు వస్తున్నాయి. కూటమి శ్రేణులను సమన్వయం చేసుకోలేకపోతున్నారన్న విమర్శ ఉంది. పైగా ఇక్కడ తెలుగుదేశం పార్టీ బలంగా ఉండడం.. జనసేన ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో ఒక రకమైన గందరగోళం ఉంది. అందుకే ఈ నియోజకవర్గాన్ని టిడిపికి విడిచిపెట్టి.. మరో నియోజకవర్గాన్ని జనసేన ఎంచుకుంటుందన్న టాక్ కూడా నడుస్తోంది.మరోవైపు వచ్చే ఎన్నికల్లో ఇక్కడ నుంచి టిడిపి అభ్యర్థిగా అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు పోటీ చేస్తారన్న ప్రచారం కూడా ఉంది. విజయనగరం అసెంబ్లీ స్థానాన్ని జనసేనకు విడిచిపెడతారని.. ఇక్కడ మాత్రం టిడిపి తీసుకుంటుందన్న టాక్ నడుస్తోంది. జనసేనకు ఇప్పటికే పాలవలస యశస్విని అనే మహిళ నేత నాయకురాలిగా ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో విజయనగరం అసెంబ్లీ టికెట్ ఆశించారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో ఆమె తూర్పు కాపు కార్పొరేషన్ చైర్ పర్సన్ పదవి వరించింది. అయితే ఈసారి తూర్పు కాపు సామాజిక వర్గానికి విజయనగరంలో ప్రాధాన్యం ఇవ్వాలని చూస్తోంది కూటమి. ఎందుకంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. తూర్పు కాపు సామాజిక వర్గాన్ని తెరపైకి తెస్తోంది. అందుకు ధీటుగా కూటమి జనసేనకు టికెట్ ఇచ్చి.. తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన యశస్వినికి అవకాశం ఇస్తారని తెగ ప్రచారం జరుగుతుంది. అయితే నెల్లిమర్ల వెళ్లేందుకు అదితి గజపతిరాజు ఒప్పుకుంటారా? ఈ ప్రచారంలో నిజం ఎంత ఉంది? అనేది త్వరలో తెలుస్తుంది.

# క్రెడిట్ వార్.....

విజయనగరం, జనవరి 6, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ అంశం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. ఈ ఎయిర్పోర్ట్ క్రెడిట్ ఎవరికి దక్కాలనే విషయంపై టీడీపీ , వైసీపీ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాజెక్ట్ ఎక్కువగా ముందుకు వెళ్లిందని వైసీపీ నేతలు చెబుతున్నారు. అనుమతులు, కోర్టు వివాదాల పరిష్కారం, భూసేకరణ, శంకుస్థాపన అన్నీ తమ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని వారు గుర్తు చేస్తున్నారు. దాదాపు 80 శాతం పనులు అప్పుడే పూర్తయ్యాయని వైసీపీ వాదన.దీనికి టీడీపీ తీవ్రంగా స్పందిస్తోంది. ఒకప్పుడు జగన్ విపక్ష నేతగా ఉన్న సమయంలో భోగాపురంలో ఎయిర్పోర్ట్ అవసరమా అని ప్రశ్నించిన వీడియోలను బయటకు తీసి, అదే మీ అభివృద్ధి దృష్టికోణమా అంటూ కౌంటర్లు వేస్తోంది. ఈ నేపథ్యంలో రాజకీయ వేడి పెరుగుతున్నప్పటికీ, ప్రాజెక్ట్ మాత్రం కీలక దశకు చేరుకుంది.ఇదిలా ఉండగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన వ్యాఖ్యలు ప్రాజెక్ట్కు కొత్త ఉత్సాహం ఇచ్చాయి. ఢిల్లీ నుంచి వాణిజ్య విమానంలో నేరుగా భోగాపురం ఎయిర్పోర్ట్లో ల్యాండ్ అయి ట్రయల్ రన్ విజయవంతం కావడం గర్వకారణమని ఆయన తెలిపారు. ఎయిర్ ఇండియా (సహకారంతో గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్ట్లో తొలి విమానం దిగడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. ఈ విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టడం కూడా విశేషమని పేర్కొన్నారు.భోగాపురం ఎయిర్పోర్ట్కు సంబంధించి అనుమతులు 2016లోనే అప్పటి సివిల్ ఏవియేషన్ మంత్రి అశోక్ గజపతి రాజు తెచ్చారని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 18 నెలలుగా నిరంతర సమీక్షలతో పనులను వేగవంతం చేశామని చెప్పారు. డిసెంబర్ నాటికి పూర్తి చేయాల్సిన పనులను ఆరు నెలలు ముందుగానే పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. ఎల్ అండ్ టీ , జీఎంఆర్, డీజీసీఏ ( అధికారులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. భూములు ఇచ్చి సహకరించిన స్థానిక రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భోగాపురం ఎయిర్పోర్ట్ ఉత్తరాంధ్ర ప్రాంతానికి వరల్డ్ క్లాస్ ఏవియేషన్ హబ్గా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు శంషాబాద్ఎయిర్పోర్ట్పై వచ్చిన విమర్శలకు ఇదే సమాధానమని అన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల భవిష్యత్ ఈ ఎయిర్పోర్ట్తో మారుతుందని చెప్పారు. టూరిజం, వాణిజ్యం, ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని అంచనా వేశారు.ఇంకా నాలుగు నుంచి ఐదు నెలల్లో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ ఎయిర్పోర్ట్ ప్రారంభం కానుందని తెలిపారు. ఒడిశా , రాయపూర్ (ప్రాంతాల ప్రజలకు కూడా ఇది ఉపయోగపడుతుందని, ఎయిర్ కనెక్టివిటీ మెరుగవుతుందని అన్నారు. మొత్తంగా భోగాపురం ఎయిర్పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి నాంది పలికిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# రాయలసీమకు ద్రోహం చేసిందెవరు..

కర్నూలు, జనవరి 6, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా చేసిన ఒక్క ప్రకటన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మంటలు రేపింది. “రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే చంద్రబాబుతో మాట్లాడి ఆపించాను” అని రేవంత్ చెప్పడమే ఆలస్యం.. ఏపీలో ప్రతిపక్ష వైసీపీ భగ్గుమంది. చంద్రబాబును ‘రాయలసీమ ద్రోహి’గా చిత్రీకరిస్తూ ఆందోళనలకు దిగింది. అయితే, తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అసలు నిజాలను బయటపెట్టడంతో సీన్ రివర్స్ అయ్యింది. జగన్ హయాంలోనే ఈ ప్రాజెక్టు పనులు ఆగిపోయాయని ఆయన ఆధారాలతో సహా చూపించారు. ఈ పరస్పర విరుద్ధ ప్రకటనల నేపథ్యంలో అసలు రాయలసీమ ఎత్తిపోతలకు బ్రేకులు వేసింది ఎవరు? 2019-24 మధ్య ఏం జరిగింది? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ను ఇరకాటంలో పెట్టే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబుతో తనకు ఉన్న సాన్నిహిత్యాన్ని ప్రస్తావించారు. అక్రమ ప్రాజెక్టులను ఆపడంలో తాము సఫలమయ్యామని చెప్పే ప్రయత్నంలో రాయలసీమ ఎత్తిపోతల ప్రస్తావన తెచ్చారు. దీన్ని వైసీపీ అందిపుచ్చుకుంది. తెలంగాణ సీఎంకు తలొగ్గి చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, సీమ గొంతు కోశారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. పలు జిల్లాల్లో నిరసనలకు దిగారు.వైసీపీ ఆరోపణలు ఇలా ఉంటే.. హరీశ్ రావు మాత్రం తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో లెక్కలతో సహా వాస్తవాలను బయటపెట్టారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల కారణంగా జగన్ అధికారంలో ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆయన గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఇప్పుడు కొత్తగా ఆపించింది ఏమీ లేదని, అసలు అక్కడ పనులే జరగడం లేదని తేల్చి చెప్పారు. ఇది పరోక్షంగా జగన్ హయాంలో జరిగిన వైఫల్యాన్ని ఎత్తిచూపినట్లయింది.రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచి, రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించాలని జగన్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం 2020లో జీవో 203ని విడుదల చేసింది. అయితే, దీనికి పర్యావరణ అనుమతులు లేవని తెలంగాణ ప్రభుత్వం అప్పట్లో ఎన్జీటీని ఆశ్రయించింది. విచారణ జరిపిన ఎన్జీటీ, పర్యావరణ అనుమతులు వచ్చే వరకు పనులు చేపట్టవద్దని స్టే ఇచ్చింది. జగన్ ప్రభుత్వం ఈ అనుమతులు సాధించడంలో విఫలమైంది. అంతేకాకుండా, ఎన్జీటీ ఆదేశాలను ధిక్కరించి పనులు చేశారన్న ఆరోపణలపై ఏపీ అధికారులకు కోర్టు ధికార నోటీసులు కూడా వచ్చాయి. ఫలితంగా, టెండర్లు పిలిచి కాంట్రాక్టర్ ను నియమించినా, క్షేత్రస్థాయిలో పనులు ముందుకు సాగలేదు. హరీశ్ రావు చెప్పిన పాయింట్ ఇదే. జగన్ హయాంలోనే చట్టపరమైన చిక్కులతో ప్రాజెక్టు స్తంభించిపోయింది. 2024లో జగన్ ఓడిపోయారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. టీడీపీ వచ్చి ఏడాదిన్నరే అయింది. ఎన్జీటీ స్టే ఇంకా కొనసాగుతోంది. ఈ తరుణంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చంద్రబాబును ఇబ్బందికర పరిస్థితిలోకి నెట్టాయి. ఒకపక్క తెలంగాణతో సత్సంబంధాలు కోరుకుంటున్న చంద్రబాబు, మరోపక్క రాయలసీమ సెంటిమెంట్ ను విస్మరించలేరు. రేవంత్ వ్యాఖ్యలపై టీడీపీ నేతలు స్పందిస్తూ.. “మేము ప్రాజెక్టు ఆపేస్తామని ఎక్కడా చెప్పలేదు, చట్టపరమైన అనుమతులు తెచ్చుకుని కడతాం” అని కౌంటర్ ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి కేవలం తెలంగాణలో పొలిటికల్ మైలేజ్ కోసమే ఆ వ్యాఖ్యలు చేశారని టీడీపీ వాదన.వాస్తవాలను పరిశీలిస్తే.. ఇక్కడ ఎవరూ పూర్తిగా రైట్ కాదు. ప్రాజెక్టును ఆర్భాటంగా ప్రకటించినా, పర్యావరణ అనుమతులు సాధించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైంది. చట్టపరంగా బలమైన అడుగులు వేయలేకపోవడం వల్లే ప్రాజెక్టు ఎన్జీటీ స్టేలో చిక్కుకుంది. కాబట్టి పనులు ఆగిపోవడానికి ప్రధాన కారణం జగన్ ప్రభుత్వ వైఫల్యమే. రేవంత్ రెడ్డి ‘నేను చెప్తే బాబు ఆపారు’ అని అంటుంటే.. చంద్రబాబు ప్రభుత్వం నుండి గట్టి కౌంటర్ రాకపోవడం సీమ ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. కేసీఆర్ ను కార్నర్ చేయడానికి రేవంత్ వాడిన అస్త్రం.. పక్క రాష్ట్రంలో మంటలు రేపింది.

అక్కడ పనులు జరగడం లేదని తెలిసీ, తానే ఆపించానని చెప్పుకోవడం పూర్తిగా రాజకీయ ఎత్తుగడ.అసలు విషయం ఏంటంటే.. ప్రస్తుతం రాయలసీమ ఎత్తిపోతల పనులు జరగడం లేదు. అవి జగన్ హయాంలోనే ఎన్జీటీ కేసుల వల్ల ఆగిపోయాయి. ఇప్పుడు కొత్తగా చంద్రబాబు ఆపిందేమీ లేదు, రేవంత్ ఆపించిందీ ఏమీ లేదు. కానీ, ఇద్దరు సీఎంల మధ్య ఉన్న దోస్తీని అడ్డం పెట్టుకుని వైసీపీ రాజకీయం చేస్తుంటే, గతాన్ని గుర్తు చేస్తూ హరీశ్ రావు వాస్తవాలను బయటపెట్టారు. అంతిమంగా రాజకీయ నాయకుల మాటల యుద్ధంలో రాయలసీమ నీటి హక్కులు పక్కదారి పడుతున్నాయన్నది చేదు నిజం.

# మళ్లీ రేసులోకి ధర్మాన



శ్రీకాకుళం, జనవరి 6, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే అత్యంత సీనియర్ రాజకీయ నాయకుల్లో ఒకరిగా ధర్మాన ప్రసాదరావు కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన రాజకీయ జీవితం దశాబ్దాల పాటు సాగింది. కాంగ్రెస్ పార్టీ లో దీర్ఘకాలం పనిచేసిన ఆయన, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో మరింత బలమైన నాయకుడిగా ఎదిగారు. 1989లో తొలిసారి శాసనసభలో అడుగుపెట్టిన ధర్మాన, అదే సమయంలో మంత్రి పదవిని కూడా దక్కించుకున్నారు. అప్పటి నుంచి కాంగ్రెస్లోనే కొనసాగుతూ 2014 వరకు కీలక బాధ్యతలు నిర్వహించారు.రాష్ట్ర విభజన తరువాత రాజకీయ పరిస్థితులు మారాయి. అనుకోని పరిణామాల మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్లో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని వ్యతిరేకించినా, తర్వాత అదే నేత ఆధ్వర్యంలో పని చేయాల్సి వచ్చింది. పార్టీ మారిన తర్వాత కూడా ఆయన రాజకీయ అనుభవం కారణంగా వైసీపీలో ప్రాధాన్యం దక్కింది. అయితే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన పార్టీ నుంచి బయటకు వస్తారన్న ప్రచారం సాగింది. దానికి అనుగుణంగా దాదాపు ఏడాది పాటు ఆయన రాజకీయంగా మౌనంగా ఉండిపోయారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు.ఇటీవల మాత్రం ధర్మాన మళ్లీ యాక్టివ్గా మారారు. ఈ మార్పు వెనుక కుమారుడి రాజకీయ భవిష్యత్తే ప్రధాన కారణమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఆయన కుమారుడు రామ్ మనోహర్ నాయుడు కు సరైన రాజకీయ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ధర్మాన మళ్లీ రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి, ధర్మాన ప్రసాదరావుకు కీలక బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు చర్చనీయాంశంగా మారాయి.ఈ పరిణామాల మధ్య ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ( చేసిన వ్యాఖ్యలు రాజకీయ వేడిని పెంచాయి. ఆయన ధర్మాన సోదరులపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, పార్టీని నాశనం చేస్తున్నారంటూ బహిరంగంగా విమర్శించారు. తన పరాజయాల వెనుక కొన్ని రాజకీయ కుటుంబాల పాత్ర ఉందని కూడా పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదు చేస్తూ, ధర్మాన కుటుంబాన్ని నమ్మవద్దని కోరిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ వ్యాఖ్యల అనంతరం దువ్వాడ శ్రీనివాస్ పార్టీ నుంచి సస్పెండ్ కావడం గమనార్హం.ఇప్పుడు అదే సమయంలో ధర్మాన ప్రసాదరావుకు మరింత ప్రాధాన్యం పెరగడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా లో ధర్మాన కుటుంబానికి ఉన్న పట్టు దృష్ట్యా, జగన్ వారి సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నారని సమాచారం. తాడేపల్లి కేంద్ర కార్యాలయం బాధ్యతలను ధర్మానకు అప్పగించే ఆలోచన కూడా ఉందని తెలుస్తోంది. ఇప్పటివరకు విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి (, వైవి సుబ్బారెడ్డి వంటి నేతలపై ఆధారపడిన జగన్, ఇకపై పార్టీ బలోపేతం కోసం సీనియర్ నాయకులను ముందుకు తెచ్చే వ్యూహం రచిస్తున్నట్లు కనిపిస్తోంది.ఈ పరిణామాలన్నీ దువ్వాడ శ్రీనివాస్ రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు చూస్తే, ధర్మాన ప్రసాదరావుకు ఇచ్చే ప్రాధాన్యం ద్వారా పార్టీలో కొత్త సమీకరణాలు మొదలవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మూడేళ్ల కోసం పక్కా వ్యూహాలు

విజయవాడ, జనవరి 6, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం బెంగళూరులో ఉన్నప్పటికీ, ఆయన దృష్టి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల భవిష్యత్తుపైనే ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు పార్టీని మళ్లీ బలోపేతం చేయడం, మరోవైపు అధికార కూటమి వేగాన్ని ఎదుర్కొని వైసీపీని రాజకీయంగా నిలబెట్టడం, అలాగే రాబోయే మూడేళ్లలో జరగనున్న ఎన్నికల కోసం పక్కా వ్యూహాలు రూపొందించడం వంటి అంశాలపై జగన్ సీరియస్గా ఆలోచిస్తున్నారని సమాచారం.కొత్త ఏడాది 2026 ప్రారంభమవడంతో జగన్ ప్రజల్లోకి రావడానికి సిద్ధమవుతున్నారని అంటున్నారు. సంక్రాంతి పండుగ తర్వాత జిల్లాల పర్యటనలకు ఆయన రంగం సిద్ధం చేస్తారని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలను కవర్ చేస్తూ ఈ టూర్లు నిర్వహించాలన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు. ఈ పర్యటనలు దాదాపు ఆరు నెలల పాటు నిరాటంకంగా కొనసాగుతాయని, ఈ సమయంలో పార్టీ పరిస్థితిని పూర్తిగా అంచనా వేయాలని ఆయన భావిస్తున్నారట.జిల్లాల పర్యటనల అనంతరం పార్టీలో కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశముందని అంటున్నారు. గ్రౌండ్ లెవెల్ నుంచి వచ్చే నివేదికలు, నాయకులు మరియు కార్యకర్తల నుంచి నేరుగా అందే ఫీడ్బ్యాక్ ఆధారంగా నియోజకవర్గ స్థాయిలో మార్పులు చేస్తారని అంచనా. కొందరు నాయకులకు బాధ్యతలు మారవచ్చు, మరికొందరికి కొత్త అవకాశాలు కల్పించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.ఇదే సమయంలో జగన్ 2027లో మరోసారి భారీ పాదయాత్రకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం కూడా బలంగా వినిపిస్తోంది. గతంలో 2017లో ప్రారంభమైన పాదయాత్ర 2019లో పార్టీకి ఘన విజయం తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అదే సెంటిమెంట్ను కొనసాగించాలనే ఆలోచనతో 2027ను ఎంచుకున్నారని చెబుతున్నారు. అయితే ఈసారి నవంబర్లో కాకుండా ఫిబ్రవరి లేదా మార్చి నుంచే పాదయాత్ర ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం.ఈసారి పాదయాత్ర మరింత భారీగా ఉండబోతోందని అంటున్నారు. సుమారు ఐదు వేల కిలోమీటర్ల లక్ష్యంతో జగన్ నడవాలని భావిస్తున్నారట. అందుకే 2029 ఎన్నికల నాటికి పాదయాత్ర పూర్తయ్యేలా ముందుగానే ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర దాదాపు 24 నెలల పాటు కొనసాగే అవకాశమూ ఉందని అంచనా.అయితే గత పాదయాత్ర సమయంలో జగన్ తల్లి విజయమ్మ , చెల్లెలు షర్మిల పార్టీ వ్యవహారాలను చూసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. విజయమ్మ రాజకీయాలకు దూరంగా ఉండగా, షర్మిల కొత్త రాజకీయ దారిలో వెళ్లనున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో పార్టీకి నాయకత్వ స్థాయిలో ఒక లోటు కనిపిస్తోందని అంటున్నారు. అందుకే జగన్ కొత్త ఆలోచనలపై దృష్టి పెట్టారని సమాచారం. తన సతీమణి భారతిని రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాను పాదయాత్రలో బిజీగా ఉన్నా పార్టీని పర్యవేక్షించేందుకు ఆమె ఉపయోగపడుతుందని జగన్ భావిస్తున్నారట. ఆమెకు రాజకీయ అవగాహన కల్పించడానికి 2026 సరైన సమయమని, ఈ ఏడాదిలోనే ఆమె ఎంట్రీపై ప్రకటన వచ్చే అవకాశముందని అంటున్నారు. అయితే ఈ ప్రచారంలో ఎంతవరకు నిజం ఉందన్నది కాలమే తేల్చాల్సి ఉంది.

# అడ్డంగా బుక్కైన టీడీపీ నేత

తిరుపతి, జనవరి 6,రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రభుత్వ భూములను, మాజీ సైనికులకు కేటాయించిన స్థలాలను చెరబట్టారనే ఆరోపణలు అన్నమయ్య జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. మదనపల్లె టీడీపీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్పై వచ్చిన భూ ఆక్రమణ ఆరోపణలపై లోకాయుక్త సీరియస్ అయ్యింది. పేదలకు, సైనికులకు చెందాల్సిన భూములను నకిలీ పత్రాలతో కాజేసిన వైనంపై కలెక్టర్ నివేదిక ఇవ్వడంతో ఈ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది.మదనపల్లె నియోజకవర్గం పరిధిలోని బి.కె.పల్లి గ్రామంలో సర్వే నంబర్ 8/1లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమి చుట్టూ ఈ వివాదం ముడిపడి ఉంది. ఇది ప్రభుత్వ రికార్డుల ప్రకారం ‘చెరువు పోరంబోకు’ భూమి. దీనిని గతంలో దేశం కోసం పోరాడిన మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించింది.

అయితే, 2016లో దొమ్మలపాటి రమేష్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఈ భూమిని కబ్జా చేశారనేది ప్రధాన ఆరోపణసుమారు 2.92 ఎకరాల ఈ విలువైన భూమిని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, ఆయన భార్య సరళ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ ప్రభుత్వ భూమిని ప్రైవేట్ ఆస్తిగా మార్చుకునే క్రమంలో రెవెన్యూ చట్టాలను, నిబంధనలను తుంగలో తొక్కినట్లు అధికారుల విచారణలో తేలింది. ఈ భూ కుంభకోణంలో కేవలం రాజకీయ నాయకులే కాదు, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న రెవెన్యూ అధికారులు కూడా కీలక పాత్ర పోషించడం విస్మయం కలిగిస్తోంది. అప్పటి తహశీల్దార్ శివరామిరెడ్డి, ఆర్ఐ, వీఆర్ఓ లు ఎమ్మెల్యేతో కుమ్మక్కై రికార్డులను తారుమారు చేశారు.మరీ ముఖ్యంగా, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజైన ఆదివారం తహశీల్దార్ కార్యాలయం తెరిచి మరీ రికార్డులను మార్చినట్లు విచారణలో బయటపడింది. ఆన్లైన్ రికార్డుల్లో పేర్లు మార్చడం, నకిలీ పట్టాలు సృష్టించడం వంటివి అత్యంత పథకం ప్రకారం జరిగాయి. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం. మాజీ ఎమ్మెల్యే ఒత్తిడికి తలొగ్గి, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు సహకరించారని కలెక్టర్ నివేదిక నిర్ధారించింది.ఈ అక్రమాలపై దాఖలైన ఫిర్యాదును విచారించిన లోకాయుక్త న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. మాజీ సైనికులకు ఇవ్వాల్సిన భూమిని కబ్జా చేయడం, చెరువు పోరంబోకు భూమిని ఆక్రమించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్ నివేదిక ఆధారంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఈ అక్రమాలకు సహకరించిన ఐదుగురు ప్రభుత్వ అధికారులపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలు జారీ చేసింది.

అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం కింద బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేసింది. మదనపల్లెలో ఇటీవల సబ్-కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్ల దగ్ధం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ ఘటన మరువకముందే, ఇప్పుడు మాజీ ఎమ్మెల్యేపై భూ కబ్జా ఆరోపణలు రుజువు కావడం, లోకాయుక్త జోక్యం చేసుకోవడం దొమ్మలపాటి రమేష్ రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే అవకాశం ఉంది.సాధారణంగా రాజకీయ ఆరోపణలు వేరు, సాంకేతిక ఆధారాలతో కూడిన అధికారుల నివేదికలు వేరు. ఇక్కడ కలెక్టర్ స్వయంగా విచారణ జరిపి, రికార్డుల తారుమారుని నిర్ధారించడం మాజీ ఎమ్మెల్యేకు పెద్ద ఎదురుదెబ్బ. రాబోయే రోజుల్లో ఈ కేసు విచారణ ఎలా సాగుతుంది? క్రిమినల్ కేసుల నమోదు తర్వాత అరెస్టుల వరకూ వెళు _ందా? అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఏది ఏమైనా, కంచే చేను మేసిన చందంగా రక్షించాల్సిన ప్రజాప్రతినిధులే భక్షకులుగా మారారన్న విమర్శలకు ఈ ఘటన బలం చేకూరుస్తోంది.

## అంధకారంలో జిల్లెల్లగూడెం గ్రామం

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం జిల్లెల్లగూడెం గ్రామం అంధకారంలో వుండిపోయింది. గత నాలుగు రోజుల క్రితం ట్రాన్స్ఫారం కాలిపోవడంతో జిల్లెల్ల గూడెం గ్రామంలో విద్యుత్తు నిలిచిపోయింది. విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్థుల ఆరోపణ. త్రాగునీరు లేక కరెంటు లేక ఆ గ్రామం నానా అవస్థలు పడుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అంటున్నారు. గిరిజన గ్రామమే కదా పోతే పోనీలే అన్నట్లుగా అధికారులు వ్యవహరించడంతో ఆ గ్రామం అంధకారంలోకి వెళ్లిపోయింది. ఎన్నిసార్లు విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ ప్రజలు విన్నవించుకున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని అంటున్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న సాయి ధరమ్

విజయవాడ మంగళవారం నాడు తెలుగు సినీనటుడు సాయి దుర్గా తేజ్ (సాయి ధరమ్ ) కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ధర్మకర్తలమండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు, పద్మావతి ఠాకూర్ స్వాగతం పలికి అమ్మవారి దర్శనంనకు తీసుకువెళ్లారు. దర్శనం అనంతరం వేద పండితులు ఆశీస్సులు అందజేశారు. ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బివి రెడ్డి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

# ఓవర్ గ్రౌండ్ వర్కర్లను లేపేస్తున్న అజ్ఞాత సాయుధులు

న్యూఢిల్లీ, జనవరి 6, (న్యూస్ పల్స్) ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భద్రతా సంస్థలు యోజనాత్మక మలుపు తిరిగాయి. మొదటి పంజా ఉగ్రవాదులపై ఉండగా, ఇప్పుడు వారి మద్దతు వ్యవస్థపై కేంద్రీకరిస్తున్నాయి. ఇది దీర్ఘకాలిక విజయానికి మార్గం సుగమం చేస్తోంది.పాకిస్తాన్‌లోని ఉగ్రవాద నాయకులు కేవలం ఆదేశాలు ఇవ్వడంతో ఆగరు.. రిక్రూట్‌మెంట్, శిక్షణ, ఆయుధ సరఫరా చేస్తారు. అయతే భారత్‌లోకి ఉగ్రవాదులను చొరవడానికి ఓవర్‌గ్రౌండ్ వర్కర్లు కీలకం. కశ్మీర్‌లో హంద్వాస్ లాంటి ప్రాంతాల్లో ఉండి లాజిస్టిక్స్ సామగ్రి అందించే వ్యక్తులు గుర్తించారు. ఈ వ్యక్తులు సామాన్యంగా కనిపించి, ఉద్యోగాలు చేస్తూ సురక్షిత ఆవాసాలు, తప్పించుకునే మార్గాలు, నకిలీ డాక్యుమెంట్లు సిద్ధం చేస్తారు.బాలాకోట్, పఠాంకోట్, ఉరి, సర్జికల్ స్ట్రైక్‌లు ఉగ్రవాదులను అంతం చేశాయి కానీ సమస్య మొత్తం తీరలేదు. 2014 నుంచి దృష్టి మారి, ఓవర్‌గ్రౌండ్ నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. ఉదాహరణగా, పుల్వామా దాడి తర్వాత జైష్?ఇ?మొహమ్మద్‌కు మద్దతు ఇచ్చిన 20 మంది వర్కర్లను అరెస్ట్ చేశారు. ఇది నాయకులు?ఉగ్రవాదుల మధ్య కనెక్షన్‌ను బలహీనపరుస్తోంది, దాడులు తగ్గుతున్నాయి.వీరు డబ్బు, ఆయుధాలు స్మగ్లింగ్, చొరబాటు దారులు పరిచయం చేస్తారు. సమస్యల సమయంలో తప్పించుకునే ప్రణాళికలు రూపొందిస్తారు. ఉదాహరణకు, లష్కర్?ఇ?తొయిబా నెట్‌వర్క్‌లో భాగమైన ఒక వ్యక్తి ఆయుధాలు దాచి, ఉగ్రవాదులకు ఆహారం అందించాడు. వారి విస్తృత నెట్‌వర్క్ ఉగ్రవాదానికి బలమైన మూలాలు అందిస్తుంది. ఈ లింక్‌లను ధ్వస్తం చేస్తే మొత్తం వ్యవస్థ కుప్పకూలుతుంది.ఎల్‌ఓసీ రెండు వైపులా గుర్తింపు పెరిగింది. బలూచిస్తాన్‌కు చెందిన బిలాల్ సద్దామ్ హుస్సేన్ వంటి వ్యక్తి లాజిస్టిక్స్, ప్రణాళికలు, భయాందోళనలకు కారణమయ్యాడు. అజ్ఞాత సాయుధులు అతన్ని అంతం చేశారు. మరో ఉదాహరణగా, రీసెంట్‌గా జమ్మూ ప్రాంతంలో ఒక ఓజీ డ్రోన్‌ల ద్వారా ఆయుధాలు సరఫరా చేస్తున్నట్టు గుర్తించి లేపారు. పాకిస్తాన్ దీన్ని పట్టించుకోకపోయినా, ఇది వ్యూహ విజయాన్ని సూచిస్తోంది.ఓవర్‌గ్రౌండ్ వర్కర్లపై దాడులు ఉగ్రవాదాన్ని మూలాల వద్ద నియంత్రిస్తాయి. ఇది భద్రతా దళాల సామర్థ్యాన్ని పెంచుతూ, దాడులు తగ్గిస్తుంది. దీర్ఘకాలంలో ఇది ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుంది

# మేకిన్ ఇండియాకు బూస్ట్...

న్యూఢిల్లీ, జనవరి 6, (న్యూస్ పల్స్) ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత ప్రభుత్వం మన రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై మోదీ సర్కార్ దృష్టిసారించింది.

ఈ క్రమంలో విదేశాల నుంచి ఆయుధాలు కొనుగోలు చేయడం కన్నా? స్వదేశీ ఆయుదాల తయారీని ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలో తాజాగా రక్షణ రంగానికి కేంద్రం భారీగా నిధులు విడుదల చేసింది. ఇది దేశ భద్రతను మరింత బలోపేతం చేయనుంది.ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ నుంచి వచ్చిన యూఏఎస్ దాడులు భారత వాయు రక్షణ వ్యవస్థల బలాన్ని పరీక్షించాయి. రష్యన్ ఎస్?400 మిస్సైల్ వ్యవస్థ వాటిని అణిచివేసినప్పటికీ, దాని అధిక ధర మరియు నిర్వహణ ఖర్చులు భవిష్యత్ అవసరాలకు పరిమితులు చూపాయి. ఇది స్వదేశీ సాంకేతికతలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది.

ఈ మొత్తం పూర్తిగా దేశీయ ఉత్పాదకతకు కేటాయించబడింది, ఒక్క రూపాయి కూడా విదేశాలకు రాకుండా. పినాకా రాకెట్లు 120 కి.మీ. పరిధిలో శత్రు లక్ష్యాలను చేరుకునే సామర్థ్యం కలిగి ఉంటాయి. రాడార్లు, న్యూ ఏవీ డిఫెన్స్ వ్యవస్థలు యూఏఎస్‌లను గుర్తించి, అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి.ఆర్టిలరీ రక్షణ వ్యవస్థలతో పాటు, వాయుసేన మరియు నౌకాదళాలకు అధునాతన పరికరాలు అందుబాటులోకి వస్తాయి. ఇవి అంతర్గతంగా తయారవుతుండటం వల్ల ఆర్థిక ప్రయోజనాలు మరియు స్వావలంబన పెరుగుతాయి. భవిష్యత్ దాడులకు సిద్ధంగా ఉండటమే లక్ష్యం.ఈ బడ్జెట్ స్వదేశీత్వాన్ని ప్రోత్సహిస్తూ, ఉద్యోగాలు సృష్టిస్తుంది. సాంకేతిక ఆవిష్కరణలను వేగవంతం చేస్తుంది.

ఎస్?400 వంటి విదేశీ వ్యవస్థల ఆధారపడటాన్ని తగ్గించి, ఖర్చు తక్కువ దేశీ ఆప్షన్లపై ఆధారపడటం వ్యూహాత్మకంగా గొప్ప నిర్ణయం. దీర్ఘకాలంలో ఇది భారత డిఫెన్స్ స్వావలంబనకు మైలురాయిగా నిలుస్తుంది.

## బస్సు డ్రైవర్... దేశాధ్యక్షుడు ఎలా అయ్యారు..

న్యూఢిల్లీ, జనవరి 6, (న్యూస్ పల్స్) వెనిజుల అధ్యక్షుడిని అమెరికా అరెస్ట్ చేసింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అదే కాదు, మదురో ను అరెస్ట్ చేసిన ఫోటోలను ఆయన సోషల్ మీడియాలో పంచుకున్నారు. అమెరికా సైన్యం విజయవంతమైన పని చేస్తుందని అందులో రాసుకొచ్చారు. మదురో ను అరెస్టు చేసి జైలుకు తీసుకెళ్తున్న ఫోటోలు ట్రంప్ పోస్ట్ చేయడంతో సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చకు దారితీస్తోంది.మదురో అరెస్ట్ తర్వాత వెనిజులా ప్రాంతంలో ఒక్కసారిగా పరిణామాలు మారిపోయాయి. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో అమెరికా ఏం చేస్తుంది? తనకు నచ్చిన వ్యక్తులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయిస్తుందా? ఉన్న ప్రభుత్వాన్ని తన చెప్పు చేతల్లో పెట్టుకొని.. తోలుబొమ్మ లాగా ఆడిస్తుందా.. ఈ ప్రశ్నలకు మరి కొద్ది రోజుల్లోనే సమాధానాలు లభిస్తాయి.మదురో ను అరెస్ట్ చేసిన తర్వాత అమెరికా సంబరాలు చేసుకుంటున్నది. వాస్తవానికి మదురో ఓవర్ నైట్ లో వెనిజులా దేశానికి అధ్యక్షుడు కాలేదు. అతడు చిన్న స్థాయి నుంచి తన జీవితాన్ని మొదలుపెట్టాడు. ఒక బస్సు డ్రైవర్ గా జీవితాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత రాజకీయాలలోకి వచ్చాడు. క్రమ క్రమంగా ఎదిగాడు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన.. వెనిజులా అధిపతి హ్యూగో చావేజ్ కు ప్రధాన అనుచరుడిగా మారిపోయారు. ఆ తర్వాత రాజకీయాలలో ఎదిగారు.చావెజ్ కన్ను మూసిన తర్వాత 2013లో వెనిజులా దేశానికి అధ్యక్షుడయ్యారు. అయితే ఆ దేశాన్ని ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టింది. ఇదే క్రమంలో మదురో మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. అమెరికాకు అక్రమంగా మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తున్నారని విమర్శలు వినిపించాయి. చివరికి అమెరికా మాదక ద్రవ్యాలను సాకుగా చూపించి.. వెనిజులా మీద దాడి చేసింది. మదురో ను అరెస్ట్ చేసింది.మదురో మొదటి నుంచి కూడా స్వయం ప్రతిపత్తి కల నాయకుడు. అనేక సందర్భాలలో అమెరికా ఆధిపత్యాన్ని ప్రశ్నించాడు. ఇది సహజంగానే అమెరికాకు కడుపు మంటగా మారిపోయింది. దీంతో సమయం కోసం ఎదురుచూసిన ఆ దేశం. మదురో కు చెక్ పెట్టింది. అనేక విషయాలలో ఆయనకు అడ్డు తగిలింది. చివరికి దేశం మీద దాడి చేసి.. సైన్యాన్ని మోహరించి.. అరెస్టు చేయించింది. మదురో ను అరెస్ట్ చేసిన తర్వాత.. అతడిని అమెరికా తన అదుపులో ఉంచుకుంటుంది. ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టిన తర్వాతనే బయటికి విడుదల చేస్తుందని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఒకవేళ విడుదల చేసినా.. సొంత దేశంలో అతడిని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టి.. కాలగర్భంలో కలిపేలా చేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# అన్వేష్ కు చుక్కలు...

హైదరాబాద్, జనవరి 6 నా అన్వేషణ అనే యూట్యూబ్ చానల్ ద్వారా అన్వేష్ ట్రావెలర్ గా మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. దేశ విదేశాలను తిరుగుతూ ఆ దేశంలో ఉన్న వింతలు విశేషాలను చూపిస్తూ వచ్చాడు. తద్వారా తన మాటలకు అట్రాక్ట్ అయిన జనాలు అతన్ని ఫాలో చేస్తూ అతను పెట్టే కంటెంట్ చూస్తూ వచ్చారు. అయితే ఆయన రీసెంట్ గా హిందూ దేవుళ్లను దూషిస్తూ మాట్లాడిన మాటలు గాని, గరిజపాటి గారిని ఉద్దేశించి వాడిన బూతు పదాలు గానీ, శివాజీని తిట్టిన విషయాల్లో చాలామంది చాలా రకాలుగా స్పందించారు. ముఖ్యంగా హిందూ దేవుళ్లను తిట్టడం పైన హిందూవులు తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ అతని మీద కేసులను ఫైల్ చేశారు? మొత్తానికైతే అన్వేష్ ను విమర్శించని వారు లేరు?ఇక తనను పట్టుకోడానికి తెలుగు రాష్ట్రాల పోలీసులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులకు దొరక్కకుండా ఉండటానికి అన్వేష్ విదేశాల్లోనే తిరుగుతున్నాడు. ఇప్పటికే తన యూట్యూబ్ ఛానల్ నుంచి ఐదు నుంచి ఆరు లక్షల మంది సబ్స్క్రైబర్లు తన చానెల్ ను అన్ సబ్స్క్రైబ్ చేయడంతో అన్వేష్ కి చుక్కలు కనిపిస్తున్నాయి.రీసెంట్గా ఏ జ్యాడ్ అజయ్ ను అన్వేష్ బెదిరిస్తూ పెట్టిన వీడియో ద్వారా అన్వేష్ భారీగా నెగెటివిటిని మూటగట్టుకున్నాడు? అన్వేష్ మీద దాదాపు 30 కేసుల వరకు నమోదు చేశారు. ఇక అన్వేష్ ఇండియాకి రావాలంటే ముందుగా అతని యూట్యూబ్ ఛానల్ ఐడి, ఇన్స్టా ఐడి దొరికితే అది సాధ్యమవుతుందని పోలీసులు దానికోసం తీవ్రమైన ప్రయత్నాలైతే చేస్తున్నారు.ఏది ఏమైనా కూడా ఇంకో పది రోజుల్లో అన్వేష్ కు సంబంధించిన ఛానల్స్ ఐడిని పట్టుకొని అతన్ని ఇండియాకి రప్పిస్తామని హైదరాబాద్ పోలీసులు చాలా తీవ్రమైన కసరత్తులు చేస్తున్నారు.

ఇక ఈ క్రమంలోనే అతను కనక ఇండియాకి వస్తే మాత్రం అతను హిందువుల ఆగ్రహానికి గురవ్వడమే కాకుండా అతన్ని వదిలేస్తే హిందువులందరు అతన్ని చితకబడుతారు. అలాంటి వ్యక్తిని పోలీసులు నిజంగానే ఇండియాకి తీసుకొస్తారా లేదంటే ఈ ఇష్యూ సైడ్ ట్రాక్ అయ్యేంత వరకు మేనేజ్ చేస్తున్నారా? అనేది తెలియాల్సి ఉంది?

## తప్పులు లేకుంగా ఓటర్ లిస్టు

## బీఎల్వోలతో జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్

రంగారెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ మునిసిపల్ కార్యాలయం లో బూత్ లెవల్ అధికారులతో (ఃబూలు) ఓటర్ జాబితా తయారీపై రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బూత్ లెవెల్ అధికారులతో కలిసి ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్త పని చేయాలని డిప్యూటీ కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, 2002 జాబితాతో 2025 ఎన్నికల జాబితా మ్యాపింగ్ వర్గాలుగా విభజించడం జరిగిందని ఆయన అన్నారు. చనిపోయిన ఓటర్లు, ఇతర ప్రదేశాలకు వెళ్లిన ఓటర్ సభ్యులను తొలగించడం జరుగుతుందని, తప్పు నమోదు ఉన్న వారి వివరాలను సరి చేయడం జరుగుతుందని, అలాగే క్రొత్త ఓటర్లను నమోదు చేయడం లాంటి సూచనలు సలహాలు ఇచ్చారు. ఇంటి ఇంటికి సర్వేను పక్కాగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నిర్వహించాలని, ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా ఉండాలని సూచించారు...

# రేవంత్ చాణుక్య రాజకీయం



హైదరాబాద్, జనవరి 6, రాజకీయాలలో ఉన్న వారంతా వ్యూహాలు రచిస్తుంటారు. అందులో కొంతమంది వ్యూహాలు మాత్రమే సఫలీకృతం అవుతుంటాయి. తెలంగాణ రాజకీయాలలో వ్యూహాలు రచించి.. పరిణామాలను తనకు అనుకూలంగా మార్చుకోవడంలో మొదటి నుంచి కూడా కేసీఆర్ అగ్రస్థానంలో ఉండేవారు. 2014 నుంచి 2018 వరకు ఆయన వ్యూహాలు తెలంగాణలో విజయవంతం అయ్యాయి. ఎప్పుడైతే రెండు ఉప ఎన్నికలలో ఓటమి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు రావడంతో.. కెసిఆర్ కు బ్యాడ్ టైం మొదలైంది. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు మీడియాను తన అదుపులో ఉంచుకునేవారని.. భయభ్రాంతులకు గురి చేసేవారని ఆరోపణలు వినిపించేది. ఇప్పుడు కెసిఆర్ అధికారానికి దూరం కావడంతో.. కేవలం గులాబీ మీడియా మాత్రమే ఆయన దండకం చదువుతోంది. ఇక మిగతా మీడియా పెద్దగా పట్టించుకోవడం లేదు.ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆర్థికంగా బలమైన, రాజకీయంగా శక్తివంతుడైన కేసీఆర్ ను ఎదిరించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అంతేకాదు, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడంలో విజయవంతం అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మూడోవంతు స్థానాలను గెలుచుకోవడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతులయ్యారు. ఇదే ఊపులో పురపాలకం, నగర పాలక ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నారు.. గులాబీ మీడియా, గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా ప్రతిరోజు బురద చిమ్ముతున్నప్పటికీ.. ఇష్టానుసారంగా విష ప్రచారం చేస్తున్నప్పటికీ రేవంత్ రెడ్డి ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. పైగా తనకు ఎదురవుతున్న ప్రతిబంధకాల నుంచి విజయ పాఠాలు నేర్చుకుంటున్నారు.ఇటీవల నూతన సంవత్సరం సందర్భంగా రేవంత్ రెడ్డి ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ స్వగృహానికి వెళ్లారు. ఆయనతో చాలాసేపు మాట్లాడారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వాస్తవానికి ఒక ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లడం చాలామందికి ఆశ్చర్యాన్ని కలిగించింది. అయితే రాజకీయంగా వ్యూహాలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి కాస్త విభిన్నమైన శైలి. ముఖ్యంగా మీడియాతో అనుకూలంగా ఉండడం.. మీడియా పెద్దల సలహాలు తీసుకోవడంలో రేవంత్ రెడ్డి ఎప్పటికీ ముందు వరుసలో ఉంటారు. పిసిసి అధ్యక్షుడు అయిన తర్వాత ఆయన ఎన్టీవీ, టీవీ5, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాలకు వెళ్లారు. తనకు సపోర్ట్ ఇవ్వాలని కోరారు. ఆ చానల్స్ యాజమాన్యాలతో నేరుగా భేటీ అయ్యారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను వారికి చెప్పారు. వారి దగ్గర నుంచి సలహాలు కూడా స్వీకరించారు. వాటిని రేవంత్ రెడ్డి అమల్లోపెట్టి అధికారంలోకి వచ్చారు.అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ఆ మీడియా సంస్థలను దూరం పెట్టలేదు. అలాగని తనకు భజన చేసుకునే మాధ్యమాలుగా మార్చుకోలేదు. ప్రభుత్వపరంగా తాను వేగంగా పరిపాలన సాగిస్తూనే.. మీడియా పరంగా ఆ చానల్స్ యాజమాన్యాల సపోర్ట్ కోరారు. తద్వారా యాజమాన్యాలు కూడా రేవంత్ కు సుముఖంగా మారిపోయాయి. ఫలితంగా రేవంత్ చాణక్యం ఫలవంతమై.. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో సరికొత్త శకాన్ని ఆవిష్కరిస్తుంది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీపై ఏమాత్రం ప్రజలకు నమ్మకం లేని స్థితిలో.. రేవంత్ రెడ్డి పార్టీ పగ్గాలు అందుకున్నారు. సీనియర్ విమర్శలు చేస్తున్నప్పటికీ.. కుర వృద్ధులు అడ్డగోలుగా మాట్లాడుతున్నప్పటికీ.. కెసిఆర్ అడ్డు పుల్లలు వేస్తున్నప్పటికీ.. వాటన్నింటిని తట్టుకొని రేవంత్ రెడ్డి ఇక్కడ దాకా వచ్చారు. రాజకీయాలలో చాణక్యాన్ని ఎలా ప్రదర్శించాలో నిరూపించి చూపిస్తున్నారు. ఇదే సమయంలో తాను వేస్తున్న ఉచ్చుల్లో గులాబీ పార్టీ నాయకులు పడి గిలగిల కొట్టుకుంటున్నారు. ఒకప్పుడు ఈ పరిస్థితి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఉండేది. ఇప్పుడు రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ పార్టీ అప్పర్ హ్యాండ్ ప్రదర్శిస్తోంది.. కాకపోతే అధికారంలోకి ఉన్నామని రేవంత్ రెడ్డి తల బిరుసుతనాన్ని ప్రదర్శించడం లేదు. కేవలం ప్రజలు ఇచ్చిన అవకాశం లాగానే దీన్ని చూస్తున్నారు. అందువల్లే గులాబీ పార్టీ నేతలు ఏ స్థాయిలో ఆరోపణలు చేసినప్పటికీ.. రేవంత్ రెడ్డికి వ్యతిరేక ఫలితం రావడం లేదు. వ్యతిరేక స్వరం వినిపించడం లేదు.

## సెంటిమెంట్ నమ్ముకున్న గులాబీ దళం

హైదరాబాద్, జనవరి 6, బఅఆర్ఎస్ మరోసారి ప్రజాదరణ కోసం సెంటిమెంటు మంత్రాన్నే నమ్ముకుందా?? మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ?చంద్రబాబును టార్గెట్ చేయడం కూడా అందుకేనా?? మరి ఈ మంత్రం ఫలిస్తుందా..? గతంలోలా ప్రజలు మళ్లీ కేసీఆర్ సెంటి?మెంటును ప్రజలు గౌరవిస్తారా?? ప్రస్తుతం బీఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలను చూస్తుంటే ఎవరికైనా ఇదే డౌటొస్తుంది.కృష్ణా జలాల పంపకం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై మాట్లాడే క్రమంలో కేసీఆర్.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని టార్గెట్ చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పాలమూరు రంగారెడ్డి డీపీఆర్ వెనక్కి రావడానికి కారణం చంద్రబాబు అని ఆరోపించారు. అదే సమయంలో అవసరం లేకపోయినా పెట్టుబడుల సదస్సు గురించి ప్రస్తావించారు. ఇటీవల రేవంత్ ప్రభుత్వం ఎంవోయూలపై చేస్తున్న ప్రచారాన్ని విమర్శిస్తూ.. గతంలో చంద్రబాబు హయాంలో విశాఖలో జరిగిన సదస్సులో స్టార్ హోటల్ వంట మనుషులతో ఒప్పందాలు చేయించారని ఎద్దేవా చేశారు. పాలమూరును దత్తత తీసుకుని చంద్రబాబు మోసం చేశారని, కేవలం శిలాఫలకాలతోనే కాలం గడిపారని విమర్శించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి పాలన చంద్రబాబు డైరెక్షన్‌లోనే సాగుతోందని, అందుకే తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గుతోందని విమర్శించారు.కేసీఆర్ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ ను రగిలించే ప్రయత్నం చేస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. రేవంత్ రెడ్డిని చంద్రబాబుతో ముడిపెట్టడం ద్వారా, తెలంగాణ ప్రయోజనాలను పక్క రాష్ట్రానికి తాకట్టు పెడుతున్నారనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ భావిస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఒకే దెబ్బకు ఇద్దరు ముఖ్యమంత్రులను టార్గెట్ చేయడం ద్వారా, తానొక్కడే తెలంగాణ హక్కుల కోసం పోరాడే యోధుడినని నిరూపించుకునే వ్యూహం ఇందులో ఉందని అనుకోవచ్చు.అయితే, ప్రధాన సమస్య అయిన కృష్ణా జలాల వివాదం కన్నా చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలే ఎక్కువగా హైలైట్ అవ్వడం బీఆర్ఎస్‌కు మైనస్ అయ్యే అవకాశం ఉందని మరికొందరు భావిస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అనుమతులు, నీటి వాటాల గురించి కేసీఆర్ చేసిన లోతైన విశ్లేషణ కన్నా, చంద్రబాబుపై చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో ఎక్కువగా ట్రోల్ అవుతున్నాయి. దీనివల్ల చర్చ ప్రాజెక్టుల నుంచి రాజకీయ వ్యక్తిగత దూషణలకు మళ్లింది. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో లేని చంద్రబాబును అంతగా టార్గెట్ చేయడం వల్ల ఏపీ-తెలంగాణ మధ్య మళ్లీ ఉద్రిక్తతలు పెరుగుతాయే తప్ప, ప్రస్తుత సమస్యలకు పరిష్కారం దొరకదని సామాన్యులు భావిస్తున్నారు.

# సిటీ చుట్టూ రేడియల్ రింగ్

హైదరాబాద్, జనవరి 6, హైదరాబాద్ తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జలమండలి 8 వేల కోట్ల రూపాయలతో భారీ ప్రాజెక్టును సిద్ధం చేస్తోంది. నగరం చుట్టూ సుమారు 140 కిలోమీటర్ల మేర 'రేడియల్ రింగ్ మెయిన్' పేరుతో ప్రధాన పైపులైన్ వ్యవస్థను నిర్మించనున్నారు. కృష్ణా, గోదావరి, మంజీరా వంటి అన్ని నీటి వనరులను ఈ రింగ్ మెయిన్‌తో అనుసంధానం చేస్తారు.

దీనివల్ల ఏదైనా ఒక ప్రాంతంలో పైపులైన్ పాడైతే.. మరో మార్గం ద్వారా నీటిని మళ్లించి సరఫరాకు అంతరాయం లేకుండా చేయవచ్చు.

నగరమంతటా 24 గంటల పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం.హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తోంది. పెరిగిన జనాభాకు తగ్గట్టుగా.. నగరంలోని ఏ ఒక్క ప్రాంతంలోనూ నీటి కరువు లేకుండా చూడాలని జలమండలి నడుం బిగించింది. దీని కోసం సుమారు 8 వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో ఒక ప్రత్యేకమైన తాగునీటి ప్రాజెక్టును సిద్ధం చేస్తోంది. నగరానికి నలుదిశల నుండి వచ్చే నీటి వనరులను ఒకదానితో ఒకటి కలిపేలా ఒక భారీ నెట్‌వర్క్‌ను నిర్మించడమే ఈ ప్లాన్ ముఖ్య ఉద్దేశం.సాధారణంగా నగరానికి ఒక్కో వైపు నుండి ఒక్కో నది లేదా రిజర్వాయర్ నీరు వస్తుంది. అయితే.. ఏదైనా ఒక పైపులైన్ పాడైతే ఆ ప్రాంతానికి నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోతుంది. ఇలాంటి సమస్య రాకుండా ఉండటానికి, నగరం చుట్టూ సుమారు 140 కిలోమీటర్ల మేర ఒక పెద్ద రింగు లాంటి ప్రధాన పైపులైన్‌ను ఏర్పాటు చేస్తారు. దీనినే 'రేడియల్ రింగ్ మెయిన్' అని పిలుస్తారు. దీనికి అదనంగా మరో 96 కిలోమీటర్ల మేర చిన్న పైపులైన్ల ద్వారా నగరంలోని వివిధ వాటర్ ట్యాంకులకు కనెక్షన్ ఇస్తారు.ప్రస్తుతం హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి నదులతో పాటు సింగూరు, మంజీరా.. జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి తాగునీరు అందుతోంది. ఈ కొత్త ప్రాజెక్టు వల్ల ఈ నీటి వనరులన్నీ ఒకే వ్యవస్థతో అనుసంధానం అవుతాయి. ఉదాహరణకు మంజీరా పైపులైన్‌కు రిపేర్లు వస్తే.. వెంటనే అదే రింగ్ మెయిన్ ద్వారా గోదావరి లేదా కృష్ణా జలాలను ఆ ప్రాంతానికి మళ్లించవచ్చు. నగరం చివరన ఉన్న ప్రాంతాలకు కూడా సమానమైన నీరు అందుతుహైదరాబాద్ ప్రజలకు రోజులో ఎప్పుడైనా నీరు వచ్చేలా (24/7 నీటి సరఫరా) చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే రింగ్ మెయిన్ వ్యవస్థ ఎంతో అవసరం. రాబోయే రెండేళ్లలో గోదావరి రెండు, మూడు దశల పనులు కూడా పూర్తవుతాయి. ఆ నీటిని కూడా ఈ రింగ్ మెయిన్‌కు కలిపితే.. భవిష్యత్తులో నీటి ఎద్దడి అనే మాట వినిపించదు.పాత పైపులైన్లు తరచూ పగిలిపోవడం వల్ల నీరు వృథా కావడమే కాకుండా... మరమ్మతులు చేసే వరకు ప్రజలు అల్లాడిపోతున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఈ కొత్త పైపులైన్లు వేయడం వల్ల నిర్వహణ కూడా సులభం అవుతుంది.

ఈ భారీ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు రాబోయే 50 ఏళ్ల వరకు ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు.

# మావోయిస్టుల్లో మిగిలింది వారే...

హైదరాబాద్, జనవరి 6, తెలంగాణను మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చే దిశగా ప్రభుత్వం వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో ఉన్న 17 మంది తెలంగాణ వాదులు జనజీవన స్రవంతిలో కలిస్తే.. రాష్ట్రం నుంచి ఆ సిద్ధాంతం పూర్తిగా కనుమరుగవుతుందని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీతో పాటు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చే దిశగా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం వ్యూహాత్మక అడుగులు వేస్తోందని డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో కొనసాగుతున్న తెలంగాణ వాళ్లంతా జన జీవన స్రవంతిలో కలిస్తే.. రాష్ట్రం నుంచి ఆ సిద్ధాంతం పూర్తిగా కనుమరుగవుతుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అడవుల్లో ఉన్నవారు లొంగిపోయి శాంతియుత జీవనం గడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డీజీపీ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో తెలంగాణకు చెందిన 17 మంది ఉన్నారు వీరిలో కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు, అండర్‌గ్రౌండ్‌లో ఒకరితో పాటు మరొకరు ఉద్యమంలో కొనసాగుతున్నారు.ఈ 17 మంది మావోయిస్టులపై ప్రభుత్వం మొత్తం రూ. 2.25 కోట్ల భారీ రివార్డును ప్రకటించింది. వీరు గనుక ఆయుధాలు వీడి లొంగిపోతే.. పునరావాస ప్యాకేజీ కింద ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని డీజీపీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం అడవుల్లో ఉన్న ఆ 17 మందిలో ఐదుగురు మహిళలు ఉన్నట్లు డీజీపీ అధికారికంగా ప్రకటించారు. వీరంతా కీలక బాధ్యతల్లో ఉన్నట్లు సమాచారం. మహిళా మావోయిస్టులు లొంగిపోతే వారి కుటుంబాలకు కూడా ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కాగా, గత కొన్నేళ్లుగా తెలంగాణలో మావోయిస్టుల ప్రాబల్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కీలక నేతలు చనిపోవడం, లొంగిపోవడం పార్టీని ఆత్మరక్షణలో పడేసింది. ఇటీవల మావోయిస్టు పార్టీలో కీలక నేతగా ఉన్న పాక హనుమంతు ఎన్‌కౌంటర్‌లో మరణించడం పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. సుదీర్ఘ కాలం పాటు అండర్‌గ్రౌండ్‌లో ఉన్న అగ్రనేత రాజిరెడ్డి ఇటీవల పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు టాప్ మావోయిస్టు బర్సే దేవా మరికొందరు కీలక నాయకులు కూడా హింసా మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. ఈ పరిణామాలు మిగిలి ఉన్న 17 మందిపై కూడా ఒత్తిడి పెంచుతున్నాయి. 'ఆపరేషన్ కగార్' గడువు ముగిసేలోపే తెలంగాణ పూర్తిస్థాయిలో మావోయిస్టు రహిత రాష్ట్రంగా అవతరిస్తుందని డీజీపీ ధీమా వ్యక్తం చేశారు.మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో సాయుధ పోరాటం ద్వారా సాధించేది ఏమీ లేదని, ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను పరిష్కరించుకోవాలని పోలీసులు కోరుతున్నారు. లొంగిపోయిన వారికి ఇంటి స్థలాలు, పిల్లల చదువు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నా

# సర్వేల్లో నేతలు...

మహబూబ్ నగర్, జనవరి 6, 2025 జనవరి 25 మున్సిపాలిటీ పాలక వర్గం గడువు ముగిసింది. పాలకవర్గం ముగిసిన రోజు నుండి ప్రత్యేక అధికారుల పాలన లో మున్సిపాలిటీ శాఖ పని చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. త్వరలో మున్సిపాలిటీ ఎన్నికలకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలు జారీ అయ్యాయి. అందులో భాగంగానే ఓటర్ల జాబితా సవరణ ముసాయిదా వంటి కార్యక్రమాలు కూడా వేగవంతం దిశగా పనుల్లో సంబందించిన అధికారులు నిమగ్నమయ్యారు. మున్సిపాలిటీ పీఠం పై తమ పార్టీ జెండా పాగ వేసేందుకు అధికార, ప్రతి పక్ష పార్టీలు ఇప్పటికే ఎత్తులకు పై ఎత్తులను వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఏ వార్డు లో ఏ అభ్యర్థి నిలబడితే గెలుస్తారో వంటి సర్వే చేసే పనిలో అటు అధికార పార్టీ ఇటు ప్రతిపక్ష పార్టీలు నిమగ్నమయ్యారు. ఇప్పటికే సోషల్ మీడియా, అభ్యర్థులకు తెలియని వ్యక్తుల నుండి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు లో గెలుపు గుర్రాల సర్వే ను నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఆర్థికంగా ఉన్నారు అటువంటి వారికీ ఇవ్వడం కన్నా ఆయా వార్డులో అభ్యర్థి ప్రవర్తన, పరిచయాలు, ప్రత్యర్థి కన్నా ఎక్కువ ఖర్చు పెట్టగలడా ఒక వేల పార్టీ నుండి బి ఫామ్ (టికెట్) ఇస్తే గెలుస్తాడా లేదా వంటి విషయాలపై లోతుగా సర్వే చేస్తున్నట్లు సమాచారం. గెలుపు గుర్రాలకు టికెట్ ఇస్తేనే మున్సిపాలిటీపై తమ పార్టీ జెండా పాగ ఉంటుందని ఆ దిశగా నాయకులు ఆలోచిస్తూ అడుగులు వేస్తున్నారు. పార్టీ ని నమ్ముకుని చాలా రోజుల నుండి పార్టీకి సేవ చేస్తున్నాము పార్టీ ఏ పిలుపునిచ్చిన పని చేసాం మా వార్డులో ప్రజల మద్దత్తు పుష్కలంగా ఉంది సంవత్సరం నుండి వార్డు లో వినాయక చవితి, దసరా నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, పండుగలు, పబ్బాలు, చావులు ఇలా ఎన్నో కార్యక్రమాలకు హాజరు కావడం తో పాటు ఆర్థిక సహాయకారాలు అందిస్తూ ప్రజల మధ్యలో ఉన్నాము మాకే పార్టీ టికెట్ ఇవ్వాలని నేతల ముందుకు నాయకులతో ఆశావహులు పావులు కదుపుతున్నారు. కొన్ని వార్డు లో అధికార, ప్రతిపక్ష పార్టీలో సైతం ఇద్దరు ముగ్గురు ఆశావహులు వారి వారి ప్రయత్నాలు చేస్తున్నారు.సంవత్సరం నుండి ఎదురు చూస్తున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో తాము కూడా ఫోటీలో ఉన్నామంటూ తమకు మద్దతు ఇవ్వాలని ఇప్పటికే ఆయా వార్డు లో యువత, ముఖ్యులతో ఇప్పటికే ఆశవహులు లోలోపల సమావేశాలను నిర్వహిం చుకుంటున్నారు. ఎలక్షన్ లో నాకు సపోర్ట్ చేస్తే వార్డులో జరుగబోయే అభివృద్ధి పనుల్లో పనులు ఇప్పిస్తా ఎం పని అడిగిన ఖచ్చితంగా చేసి పెడతాను ఇలా లెక్కకు మించి హామీలను ముఖ్యలకు హామీలను సైతం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

# అధికారుల్లో విజిలెన్స్ గుబులు

హైదరాబాద్, జనవరి 6, పది, పదిహేను సంవ త్సరాలుగా నీటిపారుదల శాఖలో జరిగిన అనేక అవినీతి, అక్రమాలు, అవకత వకలపై రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వేగంగా స్పందించి విచారణ జరిపింది. అన్ని సాంకేతికాంశాలు పరిశీలించింది. అక్రమాల నిగ్గుదే ల్చింది. ముఖ్యంగా కాళేశ్వరంపై ప్రభు త్వం నుంచి విచారణకు ఆదేశాలు వచ్చిం దే తడవుగా.. పకడ్బందీగా విచారణ చేసి నివేదికను ప్రభుత్వానికి అందించింది.విజిలెన్స్ విచారణలో బయటపడ్డ వాస్తవాలను, అలాగే విజిలెన్స్ నివేదికలను కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ మెచ్చుకుని తమ నివేదికలోనూ అవే అంశా లను పొందుపర్చింది. దీనితో విజిలెన్స్ విచారణ పకడ్బందీగా, లోతుగా చేశారనే ప్రశంసలు సర్వత్రా వచ్చాయి. అయితే, మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణానికి సం బంధించి రూ. 1,000 కోట్ల అవినీతి, అక్రమాలు, అవకతవకలు జరిగాయని లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందడంతో.. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు రంగంలోకి దిగారు.అలాగే కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంలో రూ. 500 కోట్ల వర కు, బుద్ధారం కెనాల్ నిర్మాణంలో రూ. 30 నుంచి 40 కోట్ల వరకు అక్రమాలు జరిగాయనే ఫిర్యాదులు అంద డంటో విజిలెన్స్ విభాగం అదే వేగంతో అంతే పకడ్బందీగా విచారణను చేపట్టింది. విచారణ అనంతరం సిద్ధం చేసిన మూడు నివేదికలు కూడా విజిలెన్స్ కమిషన్ వద్దకు చేరి నెలల కాలం అయ్యింది. ప్రభుత్వానికి మాత్రం చేరడం లేదు. ప్రభుత్వం నుంచి పచ్చజెండా ఊపితేనే.. ఈ విజిలెన్స్ నివేది కలకు మోక్షం కలుగుతుందనే విమర్శలకు ఊతమిస్తున్నాయి.ఇంతటి ముఖ్య మైన విజిలెన్స్ నివేదికలపై రాష్ట్ర ప్రభు త్వం ఎందుకు దృష్టి సారించడం లేదనే చర్చ అధికారవర్గాల్లోనూ మొదలయ్యిం ది. మిడ్ మానేరుపై విచారణ సందర్భంగానే అప్పటి నీటిపారుదల శాఖ ఈఎన్ సీని అక్కడి నుంచి మార్చాల్సి వచ్చింది. కారణం.. మిడ్ మానేరులో ఈ అవకతవకలు జరిగినప్పుడు ఆయన మిడ్ మానేరు సీఈగా బాధ్యతలు నిర్వర్తించారు.బీఆర్ఎస్ హ యాంలో కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంలో భారీగా అక్రమాలు జరిగాయని, అ లాగే బుద్ధారం కెనాల్ నిర్మాణంలోనూ కోట్ల విలువైన అవకతవకలు జరిగాయని విజిలెన్స్ విచారణలో వాస్తవాలు బయటపడ్డా యని సమాచారం. బయటపడ్డ వాస్తవాలు, అక్రమాలు, అవినీతి, అవకతవకలకు బాధ్యులనుకూడా గుర్తించి పూర్తిస్థాయి నివేదికల ను కమిషన్‌కు పంపించినా.. ప్రభుత్వం మా త్రం ఈ నివేదికలపై దృష్టి సారించకపోవడం గమనార్హం.ఫిర్యాదులు రాగానే.. ఎంత వేగంగా విచారణకు ఆదేశించారో, విచారణ నివేదికలు సిద్ధం అయిన తరువాత.. అదే స్థాయిలో సర్కారు స్పందించడం లేదనే వి మర్శలు వస్తున్నాయి. మూడు ముఖ్యమైన విజిలెన్స్ నివేదికలు కమిషన్ కార్యాలంలో మూలన పడిఉంటే.. కనీసం వీటిని బయటకు తీసుకొచ్చి, బాధ్యులపై చర్యలకు ఆదేశా లు ఇవ్వాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మీనమేషాలు లెక్కపెట్టినట్టుగా వ్యవహరించడంపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది.

# జూరాల ప్రాజెక్టును సందర్శించిన బీఆర్ఎస్ నేతలు



మహబూబ్ నగర్ పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై బీఆర్ఎస్ సమరభేరి మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్ లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది.

ప్రాజెక్టులను పడావు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వారు తీవ్రంగా ఎండగట్టారు.



# సఫిల్ గూడా ట్యాంకు పక్కన ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ మంగళవారం ఉదయము సఫిల్ గూడా ట్యాంక్ పై వ్యక్తి ఉరి వేసుకున్నాడు. అక్కడ పని చేస్తున్న సెక్యూరిటీ గార్డు బండి ప్రసాద్ ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ పోలీసులు కేసు రిజిస్టర్ చేసారు. పోస్టుమార్టం కోసము డెడ్ బాడీని గాంధీ హాస్పిటల్ కి తరలించారు. మృతుని వయస్సు 35 నుంచి 45 సంవత్సరములు వుండవచ్చు. నలుపు రంగు షర్టు మరియు వైట్ కలర్ జీన్స్ ప్యాంటు కలిగి ఉన్నాడు. అతని యొక్క పాయింట్ జేబులో నాలుగో తారీఖు కర్ణాటకలోని గౌరీ బీదనూర్ నుండి కాచిగూడ ప్రయాణం చేసినట్టు రైల్వే టికెట్ దొరికింది.

# జీహెచ్ఎంసి పరిధి బీజేపీ నేతల భేటీ



హైదరాబాద్ ఈరోజు జీహెచ్ఎంసీ పరిధిలోని ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీజేపీ ఛీఫ్ రామచంద్రరావు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ వార్డుల విస్తరణ అంశం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటిపై వచ్చిన అభ్యంతరాలు, అలాగే రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్. గౌతమ్ రావు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్చ సహా పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రజా ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా బీజేపీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతుంది.

# అంగారక సంకష్ట చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

## -అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు
## -దేవాలయాన్ని పుష్పాలు తోరణాలతో అందంగా అలంకరించిన భక్తులు



మంథని : అంగారక సంకష్ట చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది.మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టతతో కూడుకున్నది.ప్రతి పౌర్ణమి తర్వాత వచ్చే కృష్ణ పక్షంలోని నాలుగో రోజును సంకటహర చతుర్థి అంటారు. చతుర్థి తిథి మంగళవారంతో కలిసి వస్తే దానిని అంగారక చతుర్థిగా పిలుస్తారు.మంగళవారం వచ్చిన చవితి (చతుర్థి) తిథి వెయ్యి సూర్యగ్రహణాల పుణ్యకాలానికి సమానం. కృష్ణ అంగారక చవితి నాడు గణపతి ప్రీత్యర్థం ఉపవసించిన భక్తునికి వచ్చే పుణ్యం అనంతం వెయ్యి పడగల ఆదిశేషునకు సైతం ఆ వైభవాన్ని వివరించుట వీలుకాదు.సంస్కృతంలో 'అంగారక' అంటే "మంటలా ఎర్రగా ఉన్నది" అని అర్థం, ఇది మంగళవారం (కుజుడి రోజు) సూచిస్తుంది.పుష్య మాసం కృష్ణపక్షంలో అంగారక చతుర్థి రావడం చాలా అరుదు. అది గణేశోపాసకులకు అత్యంత విశేషం. మిగితా మాసాల్లో వచ్చిన కృష్ణ అంగారక చతుర్థులకంటే ఇవి చాలా ఫలప్రదం.ఈ రోజున వినాయకుడిని పూజించడం వలన కోరికలు నెరవేరుతాయని, జీవితంలోని సమస్యలు తొలగిపోతాయని భక్తులు నమ్ముతారు. ఈ రోజున చేసే పూజ వల్ల గణపతితో పాటు కుజుడు (మంగళ గ్రహం) అనుగ్రహం కూడా లభిస్తుందని, ఇది జాతకంలోని కుజ దోషాలను కూడా నివారిస్తుందని పండితులు చెబుతారు. గణపతి ముందు 16 దీపాలను వెలిగించి షోడశ గణపతులను ఆవహన చేసే ప్రక్రియ కూడా ఈరోజు చేస్తారు.కృష్ణ అంగారక చవితి నాడు గణపతిని పూజిస్తే అతి శీఘ్రంగా ఫలాలు పొందవచ్చు. అందునా ఈ రోజు ఉపవాసం చేస్తే ఏడాదిలో వచ్చి ప్రతి సంకటహర చవితికి ఉపవాసం చేసిన ఫలితం వస్తుందని కొన్ని గ్రంథాల్లో చెప్పగా, 21 సంకటహర చవితులు ఉపవసించిన ఫలం లభిస్తుందని కొన్ని పురాణ గ్రంథాల్లో కనిపిస్తుంది. అంగారక చవితి నాడు గణపతిని ఆరాధిస్తే కుజుడు కూడా ప్రసన్నుడవుతాడు. కుజుడు గణపతి కోసం చేసిన వెయ్యి సంవత్సరాల తపః ఫలితం ఈరోజు గణపతిని ఆరాధించిన వారికి లభించి, వారు అభివృద్ధి చెందుతారని గణపతి చెప్పాడట. ఈ రోజున భక్తులు గణేశుడిని పూజించి, ఉపవాసం ఉంటారు. కొత్తగా సంకష్టహర చతుర్థి ఉపవాసాలు ఉండాలనికునేవారు ఈరోజు నుండి దీక్షను ప్రారంభిస్తారు. రాత్రి చంద్రుడిని చూసిన తర్వాత ఉపవాసం విరమిస్తారు. ఇది అడ్డంకులను తొలగించి మరియు జ్ఞానం, శ్రేయస్సు,అదృష్టానికి దేవుడైన గణేశుడికి అంకితం చేయబడిన పవిత్రమైన రోజు. మంగళవారం సంకష్ట చవితి కలిసిరావ డం చాలా విశేషం. ఇంతటి విశిష్టమైన అంగారక చతుర్థి నాడు సంకటహర చతుర్థి వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోషసమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. అంగారక చతుర్థి సందర్భంగా నూతనంగా ఉపవాసాలు పట్టేవారు ఈరోజు సంకల్పం చేసుకుంటారు. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విఘ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు. అంగారక చతుర్థి సందర్భంగా గణపతి దేవాలయాన్ని మంథని పట్టణానికి చెందిన బజారు వివేక్ మాధురి దంపతులు వారి సొంత ఖర్చులతో పుష్పాలు, తోరణాలు దేవతామూర్తుల ప్రతిమలతో అందంగా అలంకరించారు.

# ఆటవీ శాఖ అధికారులతో పవన్ సమీక్షా సమావేశం





అమరావతి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం నాడు వెలగపూడిలోని సచివాలయం 2వ బ్లాక్ లో అటవీశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, పీసీసీఎఫ్ చలపతిరావు, అడిషనల్ పీసీసీఎఫ్ శాంతిప్రియా పాండే, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కీచక హెడ్ మాస్టర్ కు దేహశుద్ధి

కుత్బుల్లాపూర్ గత కొంత కాలంగా పాఠశాలలో చదువుకునే విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుడికి దేహశుద్ధి చేసిన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే?గత కొంత కాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా చంద్రగిరి నగర్ కాలనీ లో నిస్సీ స్వాతి పేరుతో ఓ పాఠశాల నడిపిస్తున్నారు విజయ్ కుమార్ అనే వ్యక్తి.

పాఠశాలలో చదివే విద్యార్థినులతో ఇంట్లో పనులు చేపించడం,వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం చేస్తూ ఎవరికైనా చెబితే పరీక్షల్లో ఫెయిల్ చేస్తానని బెదిరించేవాడని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

సోమావారం నాడు పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించాడని తల్లితండ్రులకు చెప్పింది బాలిక. ఈ ఘటన పట్ల కోపోద్రిక్తులైన తల్లిదండ్రులు పాఠశాల పై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేశారు.

ప్రధానోపాధ్యాదైన విజయ్ కుమార్ ను దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇలాంటి అనుమతులు లేని పాఠశాలల పై చర్యలు తీసుకుంటామని ఎం ఈ వో జెమినీ కుమారి తెలిపారు .

# లులు మాల్, హైపర్ మార్కెట్ లో 50 శాతం సేల్

హైపర్, ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్ లో భారీ డిస్కౌంట్‌లులు మాల్, లులు హైపర్ మార్కెట్ లో భారీ సేల్ జరగనుంది. ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు లులు ఆన్ సేల్ నిర్వహిస్తున్నట్లు మాల్ రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ మేరకు మాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ 4 రోజుల పాటు వినియోగదారుల కోసం భారీ డిస్కౌంట్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాల్ మేనేజర్ ఎబిల్ అరసన్ మాట్లాడుతూ.. ఈ సేల్ లో 50 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు. 200 లకు పైగా బ్రాండ్లు ఈ మెగా సేల్ లో పాల్గొంటున్నాయని చెప్పారు. ఫుడ్ కోర్టుతో పాటు మాల్ లోని ఇతర రిటైల్ స్టోర్లు సైతం ఇందులో పాల్గొంటున్నాయన్నారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న షాప్ అండ్ విన్ కాంటెస్ట్ లో కనీసం రూ.1999 షాపింగ్ చేసిన వాళ్లు లక్కీ డ్రా ద్వారా కారు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు...గేమ్స్, రోడ్స్ పై కూడా 50% డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపారు...

## సరూర్ నగర్ పోలీసు స్టేషన్ ను పరిశీలించిన సీపీ మహంతి

హైదరాబాద్ సరూర్నగర్ పోలీస్ స్టేషన్ను మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలకు సీపీ శ్రీకారం చుట్టారు. సరూర్నగర్ పీఎస్ పనితీరు, రికార్డులు, ప్రజా సమస్యల పరిష్కారంపై ఇన్స్పెక్టర్ సైదిరెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ ఫిర్యాదులు, బీట్ పోలీసింగ్, సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరు గురించి సీపీ సమగ్రంగా సమీక్షించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, ఏసీపీతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై బీఆర్ఎస్ బంద్

ఆదిలాబాద్ జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరుబాట నిర్వహించింది. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న ఆదిలాబాద్ పట్టణ బందుకు పిలుపునిచ్చారు. పట్టణ బంద్ నేపథ్యంలో ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట బీఆర్ఎస్ నాయకులు బైఠాయించారు. అఖిలపక్షం రైతు సంఘాల నేతలు, ప్రజా సంఘాలు వాణిజ్య వ్యాపార సంస్థలు బందుకు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు డిపో నుంచి బయటకు రాలేదు. బంద్ నేపథ్యంలో ఆదిలాబాద్ ఆర్టీసీ బస్ డిపో ఎదుట బైఠాయించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న తోపాటు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి మావలా పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# గోవా గవర్నర్ తో సీఎం చంద్రబాబు భేటి

అమరావతి గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్రానికి వచ్చిన అశోక్ గజపతిరాజును తన అధికారిక నివాసానికి ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరిద్దరూ వివిధ అంశాలపై చర్చించుకున్నారు. భోగాపురంలో నిర్మించే జీఎంఆర్ - మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యు సిటీకి భూమిని ఇచ్చినందుకు అశోక్ గజపతిరాజుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తరాంధ్ర రీజియన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇందుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించినట్టు సీఎం వివరించారు.

## హెచ్సియూ భూములు ప్లాన్ ఫెయిల్
## ఉర్దూ యూనివర్సిటీ భూములు గుంజుకుందాం

హైదరాబాద్ గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూములను వెనక్కి తీసుకోవడానికి రంగం సిద్ధం అయిందని ఆ యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఉర్దూ యూనివర్సిటీకి చెందిన 200 ఎకరాల్లో నిరుపయోగంగా ఉన్న 50 ఎకరాలను వెనక్కి తీసుకుంటామని ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. డిసెంబర్ 15లోపు ఖాళీగా ఉన్న 50 ఎకరాలను జప్తు చేయాలని రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డికి నోటీసులు జారీ చేసింది. 1998లో యూనివర్సిటీకి ఈ కేటాయింపులు జరిగాయి. వర్శిటీ భూములను కాజేస్తే మరో హెచ్చుసీయూ తరహా ఉద్యమం జరుగుతుందని విద్యార్థులు హెచ్చరించారు.

# నియంత్రణను విశ్వాసంగా పొరపాటు చేసినప్పుడు: ఒక ముస్లిం మహిళ ఆత్మగౌరవ హత్యపై స్పందన

ఒక ముస్లిం మహిళగా, ఉత్తరప్రదేశ్‌లో బురఖా ధరించడంపై ఏర్పడిన వివాదం కారణంగా ఒక తండ్రి తన భార్యను మరియు ఇద్దరు చిన్న కుమార్తెలను హత్య చేశాడన్న వార్తను నేను చదివాను.

ఈ ముగ్గురు ప్రాణాలు ఒక మహిళ, ఆమె పిల్లలు నా విశ్వాసం వల్ల కాదు, గౌరవం పేరుతో నియంత్రణ కోరిన ఒక పురుషుడి చేతిలో ఆరిపోయాయి.

ఆ నేరం భయంకరమైనదే. కానీ అంతకంటే ఎక్కువగా నన్ను కలిచివేసింది ఏమిటంటే, ఇలాంటి ఘటనలను మత వైఫల్యాలుగా చూపించడం, అవి వాస్తవానికి పితృస్వామ్యం, అసురక్షిత భావం, నియంత్రణలేని గృహహింస నుంచి పుట్టిన నేరాలైనా కూడా.స్పష్టంగా చెప్పాలి: ఖురాన్‌లోని ఏ వాక్యమూ, ప్రవక్త బోధనలూ, ఇస్లామీయ సూత్రాలేవీ కూడా ఒక మహిళ విశ్వాసాన్ని హింసతో పర్యవేక్షించడానికి, ఆమెను లేదా ఆమె పిల్లలను హత్య చేయడానికి పురుషుడికి హక్కు ఇవ్వవు. బురఖా, హిజాబ్ లేదా ఇస్లాంలోని ఏ దుస్తుల రూపమైనా వ్యక్తిగత విశ్వాసానికి వ్యక్తీకరణగా ఉండాలి, ఆధిపత్యానికి ఆయుధంగా కాదు. మహిళ దుస్తులు బలవంతానికి సాధనంగా మారినప్పుడు, అది మతపరమైనది కాకుండా రాజకీయమైనదిగా, అంతేకాదు నేరపూరితమైనదిగా మారుతుంది. పోలీసు దర్యాప్తుల ప్రకారం, ఆ నిందితుడు తన భార్య బురఖా లేకుండా బయటకు వెళ్లడాన్ని వ్యతిరేకించాడు, దానిని "గౌరవం" విషయంగా చూశాడు.

కానీ భయంతో నిలబడే గౌరవం నిజమైన గౌరవం కాదు. అది నైతికత వేషంలో ఉన్న నియంతృత్వం మాత్రమే. ప్రవక్త మహమ్మద్ తన ఇంట్లో ఎప్పుడూ హింసను అమలు చేయలేదు. ఖురాన్ కరుణ, సమ్మతి, బాధ్యతల గురించే చెబుతుంది మహిళల శరీరాలు లేదా వారి ఎంపికలపై యాజమాన్యం గురించి కాదు.ముస్లిం మహిళలుగా, మేము తరచూ అసాధ్యమైన పరిస్థితిలో నిలబెట్టబడుతుంటాం. ఇలాంటి నేరాలకు వ్యతిరేకంగా మాట్లాడితే, "మురికి బట్టలు బయట కడుగుతున్నారు" అని అంటారు.

మౌనంగా ఉంటే, సహకరించారనే ఆరోపణలు వస్తాయి. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు, మన విశ్వాసం క్రూరత్వాన్ని సమర్థించదని నిరూపించే భారం మాపై పడుతుంది. కానీ ఈ నేరం ఇస్లాం గురించి కాదు.

ఇది తన కుటుంబంపై తన అధికారం సంపూర్ణమని నమ్మిన ఒక పురుషుడి గురించి. గృహ నియంత్రణ కేసుల్లో ముందుగానే జోక్యం చేసుకోవడంలో ఇంకా తడబడుతున్న ఒక సమాజం గురించి. మహిళల స్వాతంత్రం వారు ఏమి ధరిస్తారు, ఎక్కడికి వెళ్తారు, ఎలా జీవిస్తారు ఇంకా వారి ఇంటి గోడల మధ్యే పరిమితం అవుతున్న పరిస్థితి గురించి.

ఈ విషాదాన్ని మరింత భరించలేనిదిగా చేస్తోంది ఏమిటంటే, ఈ నేరంలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు పెద్దల వక్రీకృత "గౌరవం" భావనలో ఏ మాట చెప్పే అవకాశం కూడా లేదు. వారి మరణాలు పితృస్వామ్యం మహిళల వద్ద ఆగదని, అది మొత్తం కుటుంబాలను మింగేస్తుందని మనకు గుర్తు చేస్తాయి.ఇక్కడే మౌనం సహకారంగా మారుతుంది. సమాజ నాయకులు, మతపండితులు, పొరుగువారు, కుటుంబాలు గృహహింసను "వ్యక్తిగత విషయం"గా చూడటం మానాలి; దాన్ని తక్షణ ప్రమాద సూచనగా గుర్తించాలి. మతపరమైన వేదికలు మహిళల దుస్తులను పర్యవేక్షించడానికి కాదు, బలవంతం, హింస, మరియు దౌర్జన్యాన్ని స్పష్టంగా, బహిరంగంగా ఖండించడానికి ఉపయోగించాలి. విశ్వాసాన్ని దుర్వినియోగం చేయడాన్ని ఆపాలి. చట్ట అమలు సంస్థలు, సామాజిక వ్యవస్థలు గృహ నియంత్రణపై వచ్చిన ఫిర్యాదులను ప్రాణాంతకంగా మారే ముందు గంభీరంగా తీసుకోవాలి.

నాలాంటి ముస్లిం మహిళల కోసం, మాట్లాడటం విశ్వాసానికి వ్యతిరేకంగా తిరుగుబాటు కాదు. అది విశ్వాసానికి విధేయత. ఇస్లాం ఆలోచించే, ఎంపిక చేసుకునే, విభేదించే మహిళలను భయపడదు. అది స్పష్టంగా ఖండించేది "జుల్మ్" అణచివేత. మూడు ప్రాణాలు పోయాయి.

వాటిని తిరిగి తీసుకురాలేం. కానీ వాటి తర్వాత ఏమి జరగాలో మనం నిర్ణయించవచ్చు. వారి మరణాలు కేవలం శీర్షికగా మిగిలిపోవడానికి, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించబడడానికి లేదా అసౌకర్యకరమైన మౌనంలో పాతిపెట్టబడడానికి మనం అనుమతించకూడదు.

విశ్వాసాన్ని హింస నుంచి, అధికారాన్ని క్రూరత్వం నుంచి, గౌరవాన్ని రక్తపాతంనుంచి వేరు చేయాలని మనం పట్టుదలగా నిలవాలి. ఈ విషాదం ఒక్క కుటుంబాన్ని అయినా ముందే జోక్యం చేసుకునేలా చేస్తే, ఒక్క సంస్థను అయినా వేగంగా చర్యలు తీసుకునేలా చేస్తే, లేదా ఒక్క పురుషుడినైనా తన నియంత్రణ భావనను తిరిగి ఆలోచించేటట్లు చేస్తే అప్పుడు ఈ ప్రాణాలు వృథాగా పోయినట్లుకావు. న్యాయం ఇప్పుడు శిక్షనే కాదు, ధైర్యం, బాధ్యత, మరియు సమూహాత్మక ఆత్మపరిశీలనను కూడా కోరుతోంది.

ఇన్షా వార్సీఫ్రాంకోఫోన్ మరియు జర్నలిజం అధ్యయనాలుజామియా మిల్లియా ఇస్లామియా

# రేపటి నుంచి.. నల్లగొండ జిల్లావ్యాప్తంగా.. 'నో హెల్మెట్ ?నో పెట్రోల్' నిబంధన అమలు.

### -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,






జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు, రేపటి నుంచి (బుధవారం) నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 'నో హెల్మెట్ ? నో పెట్రోల్ ' నిబంధనను అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిర్ణయం ప్రకారం, జిల్లా పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని,ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల వేగం పెంచాలి.
## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి.జనవరి 06, పేదలకు సొంత గృహం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులలో వేగం వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మున్సిపల్, ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,943 ఇండ్లకు మంజూరు కాగా, ఇప్పటివరకు 3,178 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని తెలిపారు. మంజూరు అయినా ప్రారంభం కానివి 765, బిలోబేస్ మెంట్ దశలో 695, బేస్ మెంట్ దశలో 1,196రూఫ్ దశలో 498,పూర్తి దశలో 762 ఉన్నాయని, మొత్తం 27 ఇండ్లు పూర్తి అయినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మొత్తం 3,107 ఇండ్లు మంజూరు కాగా, 2,533 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఇప్పటివరకు 26 ఇండ్లు పూర్తయ్యాయని తెలిపారు.మంథని నియోజకవర్గం పరిధిలో మొత్తం 836 ఇండ్లు మంజూరు కాగా, 645 ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందని, ఈ నియోజకవర్గంలో ఒక ఇల్లు పూర్తయ్యిందని మిగిలిన వాటిని వేగవంతం చేయాలని ఆదేశించారు ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా ప్రతి దశను క్రమబద్ధంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. మిగిలిన ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి గృహ నిర్మాణశాఖ పిడిఎఫ్ మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, డీఈ శ్రీకాంత్, అన్ని మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 400 కోట్లతో భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చేసినం..

**మేము తీసుకొచ్చిన ప్రతి రూపాయికి మంజూరు జీ.వోలు ఉన్నాయి...!**

**మేము నిధులు తెచ్చాము అంటూ చేస్తున్న అర్భటాలకు ఆధారం చూపగలరా..**

**12 కోట్లతో నేను మంజూరు చేసిన చెక్ డ్యామ్ కీ వాళ్ళ పేర్లతో శిలాఫలాకాలు వేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి**




జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ మరియు 13వ వార్డు ఖాసీమ్ పల్లిలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ గారి అధ్యక్షతన మంగళవారం జరిగిన బస్తీ బాట కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ...గత సంవత్సరమే మున్సిపాలిటీ యొక్క పదవీకాలం పూర్తయి పోయింది.నిజానికి ఎప్పుడో ఎన్నికలు జరగాల్సి ఉండగా, ప్రభుత్వం కొన్ని కారణాల వల్ల వాటిని వాయిదా వేస్తూ వచ్చింది. ఇప్పుడు ప్రభుత్వం ఎన్నికలకు సమాయత్తం అవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.అందుకే మనం కూడా ఒకసారి మన శ్రేణులను, ప్రజలను సమాయత్తం చేయాలనే ఉద్దేశంతో ఈ బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.ఈ నేపథ్యంలో, ప్రజలతో నేరుగా కలవడానికిబస్తీబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం.ఇక్కడ ఉండే చాలా మంది ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగించే వారు,వ్యవసాయ కూలీలుగా పని చేసే పరిస్థితుల్లో ఉన్నప్పటికీ నేరుగా మిమ్మల్ని కలవడం చాలా సంతోషంగా ఉన్నది. ఆ రోజు భూపాలపల్లిని గ్రామపంచాయతీ నుంచి నగర పంచాయతీగా మార్చాలని నేను నిర్ణయం తీసుకున్నప్పుడు,నాపై ఎన్నో నిరసన కార్యక్రమాలు జరిపారు.ఈ మున్సిపాలిటీ ఎందుకు? దీనివల్ల మాకు ఇబ్బందులు పెరుగుతాయి,ఇంటి పన్నులు పెరుగుతాయి,ఏం ఉపయోగం ఉంటుంది? అని చాలా మంది నన్ను ప్రశ్నించారు. ఆ రోజు మాజీ చైర్మన్ రవి, పాక్స్ చైర్మన్ సంపత్ కూడా మున్సిపాలిటీ వద్దు అనే జాబితాలో ఉన్నారు. అప్పుడు నేను ఒకటే మాట చెప్పాను ? ఏ పని చేసినా మొదట ఇబ్బంది తప్పదు,కానీ భవిష్యత్తులో మీరే దీన్ని ప్రశంసిస్తారు అని చెప్పడం జరిగింది..ఈ రోజు కాశీంపల్లిని చూస్తే,ఆ రోజు నేను తీసుకున్న నిర్ణయం సరైనది అని నిరూపించడం కొరకు బాధ్యతగా ఈ ప్రాంతాన్ని ఒక నిజమైన పట్టణంగా మార్చాలనే లక్ష్యంతో ముందుకెళ్లాను.భూపాలపల్లిలో మోటార్ సైకిల్ అయినా,కారు అయినా, ట్రాక్టర్ అయినా అన్నీ ఒకే గేర్లలో సాఫీగా వెళ్లేలారోడ్డు విస్తరణ చేసి,సెంట్రల్ లైటింగ్ పెట్టి రాత్రిపూట ఒక ఆడబిడ్డ ధైర్యంగా నడుచుకుంటూ ఎలాంటి భయం లేకుండా ఉండాలి అనే ఉద్దేశంతో రోడ్డు అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాం.ఈ రోజు మీ గ్రామంలో భూముల ధరలు ఎంతగా పెరిగాయో మీరు కళ్లారా చూస్తూనే ఉన్నారు. నేను ఆలోచించి చేసిన అభివృద్ధి పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. ఈ ప్రాంతం జాతీయ రహదారితో అనుసంధానమైంది,భూపాలపల్లి పట్టణానికి అభివృద్ధి ఒక వైపు జరిగితే,ఇంకో వైపు కూడా జరగాలనే దృష్టితో ఈ రోజు భూపాలపల్లి పట్టణాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు బైపాస్ రోడ్డు మంజూరు చేయించి,నిధులు మంజూరు చేయస్తే ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్యే దాని ప్రస్తావనే లేదు, దాని పూర్తిగా విస్మరించిండు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజలను మభ్యపెట్టేందుకు అధికార పార్టీ డ్రామాలు, కుయుక్తులకు పాల్పడుతోంది.ముఖ్యమంత్రి స్థాయి నుంచి కింది స్థాయి కార్యకర్తల వరకు అందరూ ఒక్కటే పని చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులపై బెదిరింపులు, తప్పుడు కేసులు పెట్టిస్తూ రాజకీయ వేధింపులకు పాల్పడుతున్నారు.స్థానికంగా వైస్ చైర్మన్ పై, ఎమ్మెల్యే కొందరు వ్యక్తులు దుర్మార్గంగా వ్యవహరిస్తూ, రాజకీయ కక్షసాధింపులకు పాల్పడారు. రైతులకు మేలు చేసే విధంగా పొలాలకు వెళ్ళే రోడ్డు వేస్తే అసలు అక్కడ భూమిలేని వ్యక్తితో భూమి వివాదం పేరుతో తప్పుడు ఆరోపణలు చేసి, అన్యాయంగా కేసులు నమోదు చేయించడం తీవ్రంగా ఖండించారు. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత లావాదేవీలలో ఇబ్బందులు ఉండటంతో ఒక్కరూ చేసిన హత్య కేసులో నేరానికి సంబంధం లేకుండా మరో వ్యక్తిపై తప్పుడు ఫిర్యాదు చేయించి, హత్య కేసులో ఇరికించే ప్రయత్నం చేయడం అత్యంత దారుణం. ఈ విధంగా నిర్దోషులను వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. దీని వల్ల క్షణికకాలం ఆనందం పొందవచ్చు గానీ, ఇలాంటి అక్రమ చర్యల వల్ల శాశ్వతంగా ప్రజల దృష్టిలో చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరిస్తున్నాం. ప్రజలు తమ ఓటుతో ఎన్నుకున్నది, ప్రజా ప్రతినిధులై ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదు,సమస్యలు పరిష్కరించడానికి.ఈరోజు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని, తప్పుడు కేసులు పెట్టి కొట్టించడం జరిగింది. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో చేసిన చర్యగా భావిస్తున్నాం.ప్రజాస్వామ్యంలో భయభ్రాంతులు సృష్టించే ఇటువంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు తగిన తీర్పు ఇస్తారని స్పష్టం చేశారు.మిత్రులారా...! చరిత్రను పరిశీలిస్తే హిట్లర్ లాంటి నియంతకే చివరకు పరాభవం తప్పలేదని గుర్తు చేశారు. అధికారం శాశ్వతం కాదు, పదవులు శాశ్వతం కాదు ప్రజల మద్దతుతో వచ్చిన అధికారాన్ని ప్రజలకు వ్యతిరేకంగా వినియోగిస్తే ఆ పాలకులకు తప్పకుండా ప్రజల తీర్పు ఎదురవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.పోలీస్ అధికారులు కూడా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ పనిచేయాల్సిన బాధ్యత ఉన్నవారు ఈరోజు అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లోనవుతూ, ప్రజాస్వామ్య విలువలను తాకట్టు పెడుతున్నారు. జరుగుతున్న ప్రతి సంఘటన మా డైరీలో రికార్డు అవుతూనే ఉంది. రెండు సంవత్సరాలుగా జరుగుతున్న ఈ అన్యాయాలకు తప్పకుండా మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ఎలా పాలించిందో ప్రజలకు తెలుసు. ఈరోజు మేము బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున నిలబడి ప్రశ్నిస్తున్నాం.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం నిధులు మంజూరు కాకుండానే, ఎలాంటి శాంక్షన్ లెటర్లు లేకుండానే కొత్త శిలాఫలకాలు ఏర్పాటు చేస్తోంది. గతంలో మేము శాసనసభ్యులుగా ఉన్నప్పుడు, నిధులు మంజూరు అయిన తర్వాత ప్రెస్మీట్ పెట్టి మీడియా ద్వారా ప్రజలకు తెలిపి అభివృద్ధి పనులు ప్రారంభించే వాళ్లం.ఈరోజు కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ఉద్దేశంతో, నిధులు లేని పనులకు శిలాఫలకాలు వేయడం మరో కుట్రకు నిదర్శనం. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీల్లో ఉన్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ముందుగా చెప్పకుండా అనధికారికంగా కరెంటు కోతలు విధించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కేసీఆర్ పాలనలో రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి రూ.10 వేలు సహాయం అందింది.

ఈరోజు ఆ పరిస్థితి ఉందా..? రేవంత్ రెడ్డి దొంగ ప్రభుత్వం రూ.10 వేలు కాదు, రూ.15 వేలు రైతు బంధు ఇస్తామని చెప్పిన హామీలు ఎక్కడికి పోయాయి.రైతులు యూరియా కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సకాలంలో యూరియా అందుతుందా? రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా? అన్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రైతులు పొలాల్లో పని చేయకుండా ఎరువుల కోసం లైన్లలో నిలబడాల్సి వస్తే, అది ప్రభుత్వ వైఫల్యమే. రైతుబంధు సకాలంలో అందక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. సాగు పెట్టుబడులు లేక, అప్పులు చేయాల్సిన పరిస్థితి రైతులకు ఎదురవుతోంది. రైతుల పట్ల ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని స్పష్టంగా కనిపిస్తోంది.

అదేవిధంగా సంక్షేమ పథకాల పరిస్థితి కూడా ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలకు ప్రజలు కేవలం ఓటు ద్వారానే ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. ప్రజల మద్దతు లభించదని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్రమ ఓట్ల ఆధారంగా గెలవాలని కుట్రలు చేస్తున్నారు. ప్రజలను మోసం చేసిన దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఘనంగా గెలిపించాలని ప్రజలను కోరారు

## మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఘన సన్మానం

జగిత్యాల, జిల్లాలోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లనపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి (మల్లన్న పేట జాతర) సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ పరంగా కావాల్సిన భద్రతాపరమైన ఏర్పాట్లను చేసి ప్రశాంతంగా జాతర జరుగుటకు సహకరించినందుకు మల్లన్న పేట జాతర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలోఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకముగా కలిసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, నవంబర్ 26 తేదీ నుండి డిసెంబర్ 17 వ తేదీ వరకు నిర్వహించిన మల్లన్నపేట జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారని, ఇటువంటి భారీ భక్తజనం పాల్గొనే కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవడంలో ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు పూర్తిస్థాయిలో సహకరించారని తెలిపారు. ఇందుకు గాను ప్రజలకు పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.జాతర సందర్భంగా ఏ విధమైన నేరాలు, అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా అమలు చేయడంలో డీఎస్పీ రఘు చందర్, ధర్మపురి సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ కృష్ణ సాగర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఇతర పోలీస్ అధికారులు, ఎస్ఐలు, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బంది సమిష్టి కృషి వల్లనే జాతరను విజయవంతంగా నిర్వహించగలిగామని ఎస్పీ పేర్కొన్నారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా పండుగలు, జాతరలు, ఇతర ప్రజా కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని రకాల భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సి.ఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ కృష్ణ సాగర్ రెడ్డి,ఆలయ ఈవో ట్రస్ట్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చిత్తడి నేలల సమగ్ర డాటాను సమర్పించాలి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న చిత్తడి నేలల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర డేటాను సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిసి జిల్లా వెట్ ల్యాండ్ (చిత్తడి నేలలు) కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిత్తడి నేలల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్ర, చిత్తడి నేలల నోటిఫికేషన్ అవసరాన్ని వివరించారు. జిల్లాలో చిట్యాల మండలం లోని గోపాల పూర్ చెరువును పైలెట్ ప్రాజెక్టు గా తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ చెరువు ద్వారా 4 గ్రామాలకు చెందిన 15 వందల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు క్షేత్ర స్థాయిలో పర్యటించి చిత్తడి నేలల స్థితిగతులు, విస్తీర్ణం, వినియోగం తదితర వివరాలను సేకరించి నివేదికగా సమర్పించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి డివిజన్ ఇరిగేషన్ ఈ ఈ బసవ ప్రసాద్, ఆర్డీఓ హరికృష్ణ, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ”గంజాయి” మహమ్మారితో సమాజానికి ముప్పు.

### -యుటిఎఫ్ కరపత్రాల ఆవిష్కరణలో బద్వేల్ అర్బన్ సీఐ ఎస్.లింగప్ప



బద్వేలు గంజాయి మహమ్మారి సమాజానికి తీవ్ర ముప్పు అని, దానిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్రను పోషించాలని బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.లింగప్ప పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం బద్వేలు లోని అర్బన్ పోలీస్ స్టేషన్లో యుటిఎఫ్ రూపొందించిన “బావి భారత పౌరులను గంజాయి బారి నుండి కాపాడుకుందాం” అనే కరపత్రాలను ఆయన ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాప కింద నీరులా విస్తరిస్తున్న గంజాయితో సమాజానికి తీవ్రమైన ముప్పు వాటిల్లనున్నదని, దాని బారి నుండి విద్యార్థులను, యువతను కాపాడటం ద్వారా రాష్ట్ర భవిష్యత్తును రక్షించుకుందామంటూ సామాజిక ఉద్యమం పేరుతో యుటిఎఫ్ కరపత్రాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. సమస్యలను, ఒత్తిడిలను అధిగమించలేకపోవడం పోటీని తట్టుకోలేకపోవడం, కుటుంబాలలో భావోద్రేకాలను పంచుకునే స్వేచ్ఛ లేకపోవడం, ఆన్లైన్ గేమ్స్, సోషల్ మీడియా వ్యసనం, సైబర్ ప్రభావం వల్ల విద్యార్థులు, యువత ప్రత్యేక ఆనందం పేరుతో గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. గంజాయి నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా దాని ప్రభావం రోజురోజుకు పెరగడమే కాకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలను సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటిని నింపి, వారి జీవితాలను నాశనం చేస్తున్నదన్నారు. గంజాయి వల్ల యువత విచక్షణ కోల్పోవడమే కాకుండా, సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహ శక్తులుగా మారిపోతున్నారన్నారు. విద్యార్థులు, యువత గంజాయి లాంటి మారక ద్రవ్యాల వైపు వెళ్లకుండా చైతన్య పరచడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా కార్యదర్శి కె.సుధాకర్ మాట్లాడుతూ గంజాయి ప్రభావం రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నదన్నారు. ఒకప్పుడు ఎక్కడో చాటు మాటుగా సాగిన గంజాయి ప్రయాణం నేడు పాఠశాల పరిసరాల వరకు వచ్చి చేరిందన్నారు. విద్యార్థులు, యువత గంజాయికి బానిసలుగా మారి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. గతంలో సిగరెట్ రూపంలో మాత్రమే లభించే గంజాయి నేడు చాక్లెట్స్, బిస్కెట్స్ రూపంలో పాఠశాలలు, కళాశాలల వద్ద దొరకడం తీవ్రమైన ప్రమాదానికి సంకేతమన్నారు. విద్యార్థులను, యువతను టార్గెట్ చేసి తమ సామ్రాజ్యాన్ని మరింత విస్తరించే పనిలో గంజాయి ముఠాలు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గంజాయిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై గంజాయి మాఫియా దాడులకు తెగబడిన సంఘటనలు సైతం గతంలో రాష్ట్రంలో చోటు చేసుకున్నాయన్నారు. వీటిని నిరోధించడం కోసం ప్రభుత్వం చేపట్టే చర్యలు సత్ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. గంజాయి వల్ల ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా గంజాయి నిరోధానికి పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గంజాయి మాఫియా ఆగడాలను అరికట్టేందుకు వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి మాఫియా పై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు, గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ అవగాహన క్యాంపులను నిర్వహించాలని వారు కోరారు. మెడికల్ క్యాంపులను తరచూ నిర్వహిస్తూ గంజాయికి బానిసలైన వారిని గుర్తించి తగిన చికిత్స

## కూటమి ప్రభుత్వ పాలనలో గుడివాడ ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**రూ.23 లక్షలతో అభివృద్ధి చేసిన రైతు బజార్ ను... పునర్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాము**

**దుర్భర స్థితిలో ఉన్న రైతు బజార్...రైతులు, ప్రజలకు సౌకర్యవంతంగా అభివృద్ధి చేశాం....**

**పరిశుభ్రతకు రైతులందరూ ప్రాధాన్యతనివ్వాలి....సమస్యలు ఉంటే రైతులు నేరుగా తన దృష్టికి తీసుకురండి....**

**అందరం కలిసి స్వచ్ఛ గుడివాడను సాధించుకుందాం...**

గుడివాడ డిసెంబర్ 06: కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో గుడివాడ ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రాధాన్యత ప్రకారం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.రూ.23 లక్షల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్న.... గుడివాడ రైతు బజార్ ను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునర్ ప్రారంభించి, కూటమి నేతలతో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం రైతు బజార్ లోని దుకాణాల వద్దకు వెళ్లి రైతులతో, ఎమ్మెల్యే రాము ముఖాముఖిగా మాట్లాడారు. సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించిన ఎమ్మెల్యే, రైతు బజార్లో శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము మాట్లాడారు.... టిడిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు బజార్ వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు.గత వైసిపి ప్రభుత్వం సర్వ వ్యవస్థలతో పాటు, రైతు బజార్లను కూడా నాశనం చేసిందన్నారు. గుడివాడ రైతు బజార్ అయితే మరి దుర్భర స్థితిలోకి జారుకుందని, చిన్నపాటి వర్షానికి ఇక్కడ పరిస్థితులు అద్వాన్నంగా ఉండేవన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న రైతు బజార్ పరిస్థితుల కారణంగా రైతులు, కొనుగోలుదారుల కష్టాలు వర్ణనాతీతామని ఎమ్మెల్యే రాము అన్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో సమస్యలను పరిష్కరించడంలో భాగంగా, రైతు బజార్ లో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. అభివృద్ధి చేసుకున్న రైతు బజార్ పరిసరాలు, పరిశుభ్రంగా ఉండేలా రైతులందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అశుభ్ర వాతావరణం కలిగించిన, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని, అవసరమైతే దుకాణా లైసెన్సులు కూడా రద్దు చేస్తామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతు బజార్ లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని, ఎమ్మెల్యే రాము సూచించారు.రైతు బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండలం అధ్యక్షుడు వాసే మురళి, జనసేన పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు పీన్నమనేని బాబ్జి, డాక్టర్ గోర్జి సత్యనారాయణ , పంద్రాజు సాంబయ్య,కంచర్ల,సుధాకర్, కొడాలి రామరాజు, బిజెపి నాయకులు సురే గాంధీ అంగడాల సతీష్,.....రైతు బజార్ ఈవో అమీర్,మార్కెటింగ్ ఏడి నిత్యానందం , మార్కెటింగ్ టవ బి ఎస్ ఆర్ కే ప్రసాద్.....టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, గుత్త చంటి, సయ్యద్ జబీన్, ముల్లపూడి రమేష్ చౌదరి, గోకవరపు సునీల్ , సింగవరపు ప్రభాకర్,మెరుగుమల బ్రమ్మయ్య, అల్లాడ శ్రీనివాస్,నేరుసు కాశి, మరీదు రోహిణి, సిరిపురపు తులసీరాణి, యార్లగడ్డ సుధారాణి,కొల్లు రమ్య, మాదాల సునీత, జయశ్రీ, మెటరా, గొర్ల శ్రీలక్ష్మి,మల్లికా బేగం,లోయ విజయ్ ,బొంబాయి శ్రీను, రెడ్డి షణ్ముఖ , దేవాది నాగేశ్వరరావు, పొట్లూరి కృష్ణారావు, షేక్ జానీ, రెడ్డి అప్పారావు,వంగపండు ఆదినారాయణ, పైడిముక్కల వంశీ, పలువురు రైతులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సేవలే స్ఫూర్తి, ట్రస్ట్ సేవలు అభినందనీయం.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కు ఘన సన్మానం.

## కరీంనగర్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.

## సామాజిక సేవలకు పెద్దపీట, ట్రస్ట్ కు గుర్తింపు హర్షనీయం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక సేవలను గుర్తించిన వి.ఎన్.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు (తెలంగాణమహారాష్ట్ర) అధినేత వి. నరేందర్ రెడ్డి, ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ మధు. మహేష్ కు మంగళవారం కరీంనగర్ కొత్తపెల్లి ఈ టెక్నో స్కూల్లో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితులలో సామాజిక స్పృహతో దాతల సహకారంతో ప్రారంభించిన అన్నదాన సేవలు నేటి వరకు నిర్విఘ్నంగా కొనసాగడం ప్రశంసనీయమని ఆపదలో అవసరం ఉన్నవారికి ఆర్థిక సాయం చేయడం, పలు సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సేవా భావన మరింత విస్తరించాలని, భవిష్యత్తులోనూ ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ మధు. మహేష్ మాట్లాడుతూ తమ సేవలకు గుర్తింపు లభించడం సంతోషకరమని తెలిపారు. దాతల సహకారం స్వచ్ఛంద సేవకుల అంకితభావంతోనే ట్రస్టు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నయని తెలిపారు. భవిష్యత్తులోనూ అన్నదానంతో పాటు అవసరమైన వారికి ఆర్థిక సాయం అందిస్తూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఎన్.ఆర్ .ఫౌండేషన్ సభ్యులు, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, పివి .మాధవరాజు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఎజెన్సీల వారి ద్వారా బోగస్ ఓట్లను తొలగించాలి

## జిల్లా కలెక్టర్ మను చౌదరి




**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 6:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని 12 మున్సిపాలిటీలలో తొమ్మిది జిహెచ్ఎంసిలో విలీనంకాగా మిగిలిన 3 (మూడుచింతల పల్లి, ఎల్లంపేట్, ఆలియాబాద్) మున్సిపాలిటిలలో ఎన్నికల నిర్వహాణ నిర్ణయం మేరకు ఓటరు లిస్టు పై పొలిటికల్ పార్టీ సభ్యులతో జిల్లా కలెక్టర్ మను చౌదరి సమీ సమావేశం నిర్వహించారు.

మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో అన్ని పొలిటికల్ పార్టీ సభ్యుల తో నిర్వహించిన సమీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించ నున్నందున మున్సిపల్ పరిధిలో ఓటర్ల జాబితా సవరణపై శ్రద్ధ వహించాలని ఈ ప్రక్రియలో పార్టీ సభ్యులు తమ వంతు సహకారం అందించాలన్నారు. అందులో భాగంగా ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో బోగస్ ఓట్లు, డెత్ కేసులను, డబుల్ ఓట్లను తొలగించాలని అన్నారు. ఈసారి జరిగే ఎన్నికలలో బ్యాలెట్ బాక్సుల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. వార్డుల రీ ఆర్గనైజెషన్ లో బూతులు మారిన వారిని సవరించాలని సూచించారు. వార్డులకు సంబంధించిన కాలనీలలో ప్రజలకు అనుకూలంగా ఉండేలా దగ్గరగా బూతులను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ బూతులను ఎక్కువగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైన మార్పులు చేర్పులకు సంబంధిత ఫారంలలో నమోదు చేసుకోవాలన్నారు. బూత్ లెవెల్ ఎజెన్సీల వారి ద్వారా బోగస్ ఓట్లను తొలగించాలన్నారు. నిజమైన మార్పులు ఏమైన ఉంటే వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ల నమోదు నిరంతరాయ ప్రక్రియని కొత్తగా నమోదు చేసుకునే వారు ఫారం 6 లో నమాదు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం అన్ని పార్టీల సభ్యులు తెలిపిన సమస్యల పై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో జిల్లా డిఆర్ఓ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ మతిన్, పలు పొలిటికల్ పార్టీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాతరాజు పల్లి ఉన్నత పాఠశాలలు మాక్ ఎలక్షన్ నిర్వహణ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాతరాజు పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ ఎలక్షన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా విద్యార్థులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందని, భవిష్యత్తులో విద్యార్థులు మంచి నాయకులుగా ఎదగడంలో ఈ ఎలక్షన్స్ ఎంతో బాగా తోడ్పడతాయని, అలాగే ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా విద్యార్థులు తమ ఓటును వినియోగించుకోవడం ద్వారా ఒక మంచి పరిపాలన అందించే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ ఎన్నికల ప్రాసెస్ ఎలా ఉంటుందో, ఈ ఎన్నికల ద్వారా విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభూతి పొందడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో బి. మాధవి లత (స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్) పోలింగ్ నిర్వహణలో విద్యార్థులకు తగిన శిక్షణను ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయులు సిహెచ్. జీవనజ్యోతి, ఎం. సదయ్య, ఎల్. కిరణ్ కుమార్, టి. సత్యనారాయణ, ఆర్. మల్లేష్, బి. శ్రీనివాస్, ఎల్. రవి పోలింగ్ నిర్వహణలో విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో తోడ్పాటు అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.




# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించా

## జిల్లా రవాణా అధికారి గోపినాథ్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 06** :రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఉత్సవాలలో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఎం వి ఐ లు సిహెచ్. రంజిత్ కుమార్,ఏ.కిషోర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్,కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి,మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని,రహదారులపై నియంత్రిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు.18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు, బస్సులలో,ఆటోలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు.రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం,ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల బస్సుల ధ్రువపత్రాలు, స్థితిగతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డోన్ డామినిక్, ప్రిన్సిపాల్ జోసెఫ్, సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# కవిత కాంగ్రెస్ లో చేరుతుంది...

హైదరాబాద్, జనవరి 6,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో దానం నాగేందర్, కడియం శ్రీహరి వంటి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని అనుకోలేదని, కానీ వారు వచ్చారని చెప్పారు. కవిత కూడా కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.తనకు మంత్రి పదవి ఇవ్వాలని మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం జరుగుతుందని అన్నారు. పార్టీ పెద్దలు తన విషయంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంతవరకు మంత్రి పదవి ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా పేరు మారుస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మల్‌రెడ్డి స్పందిస్తూ, పేరు మార్పు తనకు ఇష్టం లేదని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని, జిల్లా పేరు మాత్రం మార్చవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ ఎస్టేట్ ఊపందుకుందని, భూముల ధరలు పెరుగుతాయనే ఉద్దేశంతో ఎవరూ అమ్ముకోవడానికి ఆసక్తి చూపడం లేదని ఆయన తెలిపారు.

కవిత ఇంటికి క్యూ

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటి వద్దకు భారీ సంఖ్యలో ఆమె అభిమానులు చేరుకున్నారు. ‘తెలంగాణ జాగృతి’ని రాజకీయ శక్తిగా మార్చబోతున్నామని ఆమె ప్రకటించిన వెంటనే, రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నేతలు, ఉద్యమ కార్యకర్తలు భారీగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసం వద్దకు తరలివచ్చారు.ఈ సందర్భంగా కవిత తన ఇంటి బాల్కనీలో నిలబడి అందరికీ చేతులు జోడించి అభివాదం చేశారు. తర్వాత కిందకు వచ్చి ప్రతి ఒక్కరినీ పలకరించారు. “ఎలా ఉన్నారు? ఇంట్లో అందరూ బాగున్నారా?” అంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కాలం నుంచి తన వెన్నంటి ఉండి, ఇప్పుడు కష్టకాలంలో కూడా మద్దతుగా నిలిచిన ఉద్యమకారులను చూసి కవిత భావోద్వేగానికి లోనయ్యారు. కళ్లలో నీళ్లు తిరిగాయి. ఆమె గొంతు కంపిస్తూ “మీరు లేకపోతే నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు. మీరు నా బలం” అంటూ మాట్లాడారుఈ సందర్భంలో అక్కడి పరిసర ప్రాంతాలు నినాదాలతో మారుమోగాయి. “జై తెలంగాణ... కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి... తెలంగాణ జాగృతి జిందాబాద్” అంటూ నినాదాలు చేశారు. “ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కవితకు అండగా ఉంటాం. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల కోసం పనిచేస్తాం” అని నినదించారు.

మరోవైపు, రాజకీయ శక్తిగా అవతరించబోతున్నామంటూ కవిత చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయింది. కవిత రాజకీయ పార్టీని ప్రకటిస్తే... రాష్ట్ర రాజకీయ సమీకరణలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు టిక్కెట్ల పంచాయతీ!

హైదరాబాద్, జనవరి 6 సంక్రాంతి సినిమాల సందడి మొదలైంది. ఓ సినిమా తర్వాత మరో సినిమా... మొత్తం అర డజను సినిమాలు థియేటర్లలోకి రావడానికి రెడీ అయ్యాయి. ప్రతిదీ భారీ బడ్జెట్ సినిమా కింద లెక్క. హీరోల మార్కెట్ పక్కన పెట్టి మరీ భారీగా ఖర్చు చేశారు. ప్రతి సినిమాకూ క్రేజ్ నెలకొంది. అందుకని, ఆయా సినిమాలను భారీ రేట్లకు డిస్ట్రిబ్యూటర్లు కొనుగోలు చేశారు. ఇప్పుడు వాళ్ళు టికెట్ రేట్స్ పెంచితే బావుంటుందని కోరుకుంటున్నారు. ఏపీలో టికెట్ రేట్స్ పెంచడానికి ఎటువంటి సమస్య లేదు. కానీ తెలంగాణలో మాత్రం కొన్ని ఇష్యూలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో చర్చలు మొదలు అయ్యాయి. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటు అయిన కొత్తల్లో టికెట్ రేట్స్ విషయంలో ఎటువంటి సమస్యలు ఎదురు కాలేదు. కానీ ‘పుష్ప 2’ ప్రీమియర్స్ సమయంలో సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట జరగడంతో, తదనంతర పరిణామాలు తీవ్రమైన చర్చకు దారి తీశాయి. ఆ తర్వాత సైతం కొన్ని సినిమాలకు టికెట్ రేట్లు పెంచాయి. అయితే ‘ఓజీ’, ‘అఖండ 2’కు పెంచడం వల్ల ఓ న్యాయవాది తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తెలంగాణలో సినిమా టికెట్ రేట్లు పెంచడంపై కొన్నాళ్లుగా వివిధ రకాల సమస్యలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సినిమా టికెట్ రేట్లు పెంచడానికి ఇప్పుడు ‘నో’ అంటున్నారట. ఆయన విముఖత వ్యక్తం చేస్తున్నారట. ఈ తరుణంలో ముఖ్యమంత్రి దగ్గరకు ‘దిల్’ రాజు వెళ్లారని తెలిసింది. ఇప్పుడు సినిమా టికెట్ రేట్స్ హైక్ ఇష్యూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాంబర్ దగ్గరకు వెళ్ళింది. తెలంగాణలో, ఆ మాటకు వస్తే తెలుగు సినిమా ఇండస్ట్రీలో అతిపెద్ద డిస్ట్రిబ్యూటర్లలో ‘దిల్’ రాజు ఒకరు. ఆయన తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ కూడా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అందుకని, ఆయన దగ్గరకు ‘దిల్’ రాజు వెళ్లినట్టు తెలిసింది. సంక్రాంతి సినిమాలకు టికెట్ రేట్లు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డిని ‘దిల్’ రాజు రిక్వెస్ట్ చేశారట. అందుకు ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నట్టు తెలిసింది. సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఈ అంశం మీద మాట్లాడనున్నట్టు సమాచారం. ఆ చర్చలు పూర్తి అయితే ఇవాళో రేపో ఓ నిర్ణయం తీసుకోనున్నారు. అప్పుడు ఓ సినిమా తర్వాత మరొక సినిమాకు టికెట్ రేట్లు పెంచుతూ జీవో జారీ చేసే అవకాశం ఉంది. అదీ సంగతి!ప్రభాస్ ‘రాజా సాబ్’, తమిళ హీరో విజయ్ ‘జన నాయకుడు’, చిరంజీవి ‘మన శంకర వరప్రసాద్ గారు’, రవితేజ ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’, శర్వానంద్ ‘నారీ నారీ నడుమ మురారి’, నవీన్ పోలిశెట్టి ‘అనగనగా ఒక రాజు’ సినిమాలు థియేటర్లలోకి వస్తున్నాయి.

## జనవరి 16న ఎస్వీ గోశాలలో ‘గోపూజ మహోత్సవం’

తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో జనవరి 16వ తేదీ కనుమ పండుగ సందర్భంగా గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ఉదయం 5 గం.ల నుండి 10.30 గం.ల వరకు శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం, పూజ, హారతి కార్యక్రమం జరుగనుంది. ఉదయం 10.30 గం.ల నుండి 11.15 గం.ల వరకు గోపూజ, కటమ, అశ్వ, వృషభ, గజ పూజ జరుగనుంది. తదుపరి 11.15 గం.లకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు.గోపూజ మహోత్సవం రోజున గోవులకు బెల్లం, బియ్యం, గ్రాసం భక్తులు స్వయంగా తినిపించే అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకుని గోమాత, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది.

# మీ సమస్య - మా బాధ్యత అంటున్న బి.ఆర్.ఎస్.








**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6 జనవరి 2026**మీ సమస్య - మా బాధ్యత, ప్రజలతో - ప్రజల కోసం కార్యక్రమం తలపెట్టిన భారత రాష్ట్ర సమితి నాయకులకు మంగళవారం రోజున డాలర్ హిల్స్, పాషా కాలనీ పరిసర ప్రాంత ప్రజలు వెల్లుబుచ్చిన ప్రధానాంశములు: స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ గణనీయమైన ప్రజానీకానికి విద్య మరియు వైద్యం అందని ద్రాక్ష గానే మిగిలింది. సామాన్య ప్రజానీకానికి సరియైన విద్య, వైద్యం అందుబాటులో లేని కారణంగా కుటుంబ పోషణ కొరకు ఉద్యోగాలు చేస్తూ కూడా చిరు వ్యాపారాలు చేసుకుంటున్నట్టు తెలియ వచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫ్రీ బస్సు కారణంగా ఆటో డ్రైవర్లు ఫైనాన్సర్లకు వడ్డీ మరియు అసలు కట్టలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు స్థానిక ఆటో సోదరులు తెలియజేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బ్యాంకర్లతో మాట్లాడి ఆటో ఫైనాన్స్ ఇప్పించి ప్రైవేట్ ఫైనాన్సర్ల బాధ నుంచి విముక్తి కలిగించాలని ఆటో డ్రైవర్లు ప్రాధేయ పడుతున్నారు. ఇక కొంతమంది గిగ్ వర్కర్స్ తో సంభాషించి నప్పుడు చిన్న కంపెనీల్లో పని చేస్తున్న గిగ్ వర్కర్స్ కి ఇన్సూరెన్స్ మరియు పి.ఎఫ్ సదుపాయాలు లేవని తెలియ వచ్చింది. గిగ్ వర్కర్స్ ద్విచక్ర వాహనాలపై నిర్ణీత సమయంలో సేవలందించాలిసిన అవసరం ఉన్న దరిమిలా వారికి తీవ్ర మానసిక ఒత్తిడితో జీవనోపాధి కొరకు శ్రమిస్తున్న కారణంగా ప్రభుత్వం వారికి ఈ.ఎస్.ఐ సదుపాయం కలిగించాలని కోరుతున్నారు. ఇతర రా(ష్ట్రాల నుంచి వచ్చి పనిచేస్తున్న కార్పెంటర్స్, డైలీ వేజ్ వర్కర్స్ మరియు స్థానికంగా పనిచేస్తున్న రోజు వారి కూలీలకు లింగ బేధం లేకుండ సమాన వేతన చట్ట ప్రకారము పురుషులకు, మహిళలకు సమాన వేతనాలు ఇవ్వడం లేదు. దీనిపై అధికారులు దృష్టి సారించి చట్టం అమలు కొరకు చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేస్తున్న వారిలో స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, షేక్ ఆరిఫ్, సుమనళిని, సుమన్, దేవి ప్రియ, బిందు తది తరులు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందచేత



**కూకట్పల్లి (ప్రజాబలం)** జనవరి 06:కూకట్పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ డివిజన్ కి చెందిన యు. సాయమ్మ 60,000, చెక్కు ఈశ్వరమ్మ భూపతి 60,000, అల్లాపూర్ డివిజన్ కి చెందిన అనంత్ రెడ్డి 60,000, మూసాపేట్ డివిజన్ కి చెందిన మీడియా మిత్రురాలు సుజాత వరుడు 38,000, ఫతేనగర్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ యూసఫ్ ఉద్దీన్ 60,000 చెక్కులు మంజూరైనది.కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 2,78,000 రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా కూకట్పల్లి నియోజకవర్గం హేమదుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, విటల్ రెడ్డి, వరాహల స్వామి, నరసింహ యాదవ్, తిరుపతయ్య, సోను, అస్లాం , రాజేందర్, మస్తాన్ రెడ్డి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్టులోకి 20 లక్షల చేప పిల్లలు

## జిల్లా మత్స్యశాఖ ఏడి మధుసూదన్


సింగూరు ప్రాజెక్టులోకి 20లక్షల చేపపిల్లలను వదులుతున్న దృశ్యం

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 6 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా: ఉమ్మడి పుల్కల్ మండలంలోని, సింగూరు ప్రాజెక్టులోకి, మత్స్యకారుల ఉపాధి కోసం 20, లక్షల చేప పిల్లలను, వదిలినట్లు, మత్స్యశాఖ జిల్లా సహాయ సంచాలకులు, ఆర్,ఎల్, మధుసూదన్, తెలిపారు, మొదటి విడతలో భాగంగా2.70, లక్షల చెప పిల్లలను వదిలినట్లు, విడుతల వారీగా ప్రాజెక్టులోకి 20,లక్షల చేప పిల్లలను, వదులుతామన్నారు, ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు, గున్నాల నరసింహులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, మల్లన్న గారి దుర్గారెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి,గోవర్ధన్, తలారి అంజయ్య, సింగూర్, సర్పంచ్ నంది కంటి శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, బోయిని శ్రీనివాస్, యాదగిరి, యస్, ఇటిక్యాల సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రాచకిండాంలో మంత్రి నాదేండ్ల పర్యటన

విజయనగరం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ జిల్లాలో పర్యటించారు. బొండపల్లి మండలం రాచకిండాంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైలుతులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ?? పర్యటనలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వైస్ చైర్మన్ మరియు ఎండీ ఎస్.ఢిల్లీరావు, జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, జాయింట్ కలెక్టర్ ఎస్ సేదు మాధవన్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గోన్నారు..

# రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జోల్లా ప్రతినిధి జనవరి 06** :రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జి.ఎం.(టి) పి.డి. కె.ఎన్. అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతున్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలిపారు. వాహనాన్ని వేగంగా నడపడం, పరిమితికి మించి లోడ్ తో ప్రయాణించడం కారణంగా వాహనాలు అదుపు తప్పుతాయని, అందువలన ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్



లేకుండా ప్రయాణించడం, జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడం,పశువులను రహదారిపైకి వదలడం చేయవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. జాతీయ రహదారుల సిబ్బంది రహదారి నియమ, నిబంధనలను పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారులపై పని చేసే సిబ్బంది సైతం పని చేసే సమయంలో సేఫ్టీ కిట్స్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని 28 గొర్రెలు మృతి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 06 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామ స్టేజ్ వద్ద జాతీయ రహదారిపై ట్రాక్టర్ ఢీకొని సుమారు 28 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. నారాయణపేట అశోక్ నగర్ కు చెందిన కర్రెపోలా గజలప్ప తన గ్రామం వద్ద తనకున్న గొర్రెలకు మేత దొరకకపోవడంతో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆయనకున్న గొర్రెలను పట్టుకొని తిప్పుతూ మేపుతూ ఉంటాడు. అదే క్రమంలో తనకున్న గొర్రెలను నిన్నటి వరకు దండేపల్లి మండలంలో మేపి వాటిని మంగళవారం రోజున మంచిర్యాల వైపు తీసుకెళ్తుండగా లక్షెట్టిపేట వైపు నుండి మంచిర్యాల వైపు సిమెంట్ ఇటుకలలోడుతో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ తన ట్రాక్టర్ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ గొర్రెల మంద పైకి రావడంతో 28 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. గొర్రెల యజమాని గజలప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై గోపతి సురేష్ దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# విద్యుత్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్

## టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 6 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో, విద్యుత్ సమస్య, దానిలో ఏ సమస్యలు ఉన్నాయో, ఆ సమస్యలను పరిశీలిస్తూ, ప్రతి గల్లీలో విద్యుత్ శాఖ ఏఈ, ఉదయ్ భాస్కర్ తో పాటు, టేక్మాల్ టౌన్ హెల్పర్ షౌకత్ అలీ, టేక్మాల్ లో ఎక్కడెక్కడ విద్యుత్, స్తంభాల కోసం సమస్య ఉందో, స్పెషల్ డ్రైవ్ లో తెలుసుకొని, వాటిని రాసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నిమ్మ రమేష్, టేక్మాల్ గ్రామపంచాయతీ సర్పంచ్, తిమ్మిగారి సుధాకర్, మరియు వార్డు మెంబర్లు, నాగులపల్లి రాజు, నాగులపల్లి సదాశివుడు, ఆగమనోల యాదగిరి, భోగం వీరేశం, భోగం బాలకృష్ణ, వడ్ల నర్సింలు, కోఆపరేటివ్ మాజీ డైరెక్టర్ విద్యాసాగర్, టేక్మాల్ మాజీ సర్పంచ్, ఆకులపల్లి పాపయ్య, రజక






సంఘం మండల అధ్యక్షుడు రమేష్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు సాయి శేషు గౌడ్, చల్ల నరసింహులు, వెంకటాపురం గంగారం గౌడ్, పిండి శివశంకర్, తిమ్మిగారి శంకు, వడ్ల ప్రసాద్, చాకలి సతీష్, గ్రామపంచాయతీ ఈవో రాకేష్, తదితరులు పాల్గొన్నారు.....

# కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి గుండ్ల మర్పల్లి,కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బీరప్ప



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 6 ( ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి అని గుండ్లమర్పల్లి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ బీరప్ప తెలిపారు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం ఉచిత బస్సు మళ్లీ రెండో విడత ఇందిరమ్మ ఇల్లు షురూ అని గుండ్ల మర్పల్లి విలేజ్ ప్రెసిడెంట్ బీరప్ప తెలిపారు గుండ్ల మర్పల్లి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ ఐక్యమత్యంగా ఉండి అన్ని కార్యక్రమాల్లో అందరూ సపోర్ట్ చేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు అందించే దిశగా కృషి చేస్తా మనీ విద్యార్థి సంఘం అధ్యక్షులు ఈశ్వర్ తెలిపారు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన ఘనత గ్రామ ప్రజలదేనని గ్రామంలో అన్ని కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ ,అధ్యక్షతన శాసనసభ్యులు వికారాబాద్ గడ్డం ప్రసాద్ కుమార్, ఆశీస్సులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని విలేజ్ ప్రెసిడెంట్ వీరప్ప యాదవ్, ఈశ్వర్ తెలిపారు 0

# మృతుని కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 6(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:మర్పల్లి, మండల పరిధిలోని కల్కోడ,గ్రామానికి చెందిన మొల్ల బాబు సాబ్ ఆకస్మికంగా మరణించడం జరిగిందిఇట్టి విషయం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్,పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి శ్రీకాంత్ రెడ్డివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు మృతుని కుటుంబానికి 5000/- రూపాయలుఆర్థిక సహాయం పంపడం కల్కోడా సర్పంచ్ సుంకి సూర్య కళ రాములు, మాజీ సర్పంచ్ శిల శివ కుమార్, మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మృత్యుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఈకార్యక్రమంలో శ్రీ విద్య వెంకటేష్, ఎండీ యునుస్, బి ఆర్ ఎస్ వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మానవ అక్రమ రవాణాను అరికడుదాం ఏ హెఛ్ టీ యూ హెడ్ కానిస్టేబుల్ అల్లిమోద్దీన్




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 6(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లిమండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో మానవ అక్రమ రవాణాను అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని ఏ హెచ్ టి యు హెడ్ కానిస్టేబుల్ అలీముద్దీన్ అన్నారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాల యందు మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు మహిళలు జాగ్రత్తగా ఉండాలన్నారు ఎవరైనా వ్యక్తులపై అనుమానం వస్తే100 నెంబర్ కు లేదా 1098 కు ఫోన్ చేయాలని సూచించారు ఫోక్సో యాక్ట్ ఉంటుంది అన్నారు గుర్తుతెలియని వ్యక్తులు ఏదైనా తినడానికి ఇస్తే తీసుకోవద్దని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి ,ఉపాధ్యాయులు సత్యనారాయణ ,సీమ సుల్తానా ,రుబియా బేగం ,అనంత రాములు ,అయేషా సుల్తానా ,రమేష్ ,మరియు సి ఆర్ పి మల్లేశం ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు




# శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలకు ప్రభుత్వ విప్ కు ఆహ్వానం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు తేదీ: 08-01-2026 గురువారం నుండి 12 01 2026 సోమవారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను రాజన్న ఆలయ ఈవో ఎల్ .రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి ఆరాధన ఉత్సవాలకు ఆహ్వానించారు.హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ ఈవో స్వామి వారి ప్రసాదం తో పాటు ఆరాధన ఉత్సవాల ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ కు అందజేయడం జరిగింది. శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.



# పట్లూర్ లాల్ సాబ్ దర్గా ఉరుస్,కి ఎస్ ఐ, నీ ఆహ్వానించిన తుమ్మల సురేష్ కుమార్





వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 6 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మ ర్పల్లి, పట్లూర్ గ్రామంలో ఘనంగా లాల్ సాబ్ దర్గా ఉరుస్ పండగ కార్యక్రమానికి మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రవుఫ్, ను ఘనంగా సన్మానించిఆహ్వానించిన మర్పల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుతుమ్మల సురేష్ కుమార్, గ్రామ సర్పంచ్ పరు శురాం, మాజీ ఎంపిటిసి సురేష్, మరియు మైనార్టీ బ్రదర్స్, పట్లూరు గ్రామంలో అంగరంగ వైభవంగా ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగాలొ లాల్ సాబ్ దర్గా పండగ చిన్నలు పెద్దలు అక్కలు స దరులు గ్రామ పెద్దలు అన్ని వర్గాల వారు మమేకమై శాంతియుతంగా జరుపుకునే పండగ ఈ లాల్ సాబ్ దర్గా పండగ అని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ తెలిపారు సాయంత్రం చక్కటి తర్ఫీదు పొందిన గాన గంధర్వులు కవాలి అద్భుతంగా పాటలతో వివరిస్తూ ప్రజల్ని మైమరిచిపోయేంత ఉ లాసాన్ని సంతోషాన్ని కన్నుల పండుగ ఈ పండుగ కార్యక్రమం ఉంటుందని మాజీ ఎంపిటిసి సురేష్ తెలిపారు ఈ పండుగ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కోరిన కోరికలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు ఈ పండగ వురుసులో అద్భుతంగా లాల్ సాబ్,దీవెనలు ఉంటాయని ప్రజలు విశ్వాసంతో దటీలు కప్పే కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొంటారని సర్పంచ్, పరు శురాం, ఉపసర్పంచ్, అఖిల్, మైనార్టీ పెద్దలు యువకులు ప్రేమతో ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామనితెలిపారు

# మాదకద్రవ్యాలు నియంత్రిద్దాం: మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 6:సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని ఈగల్ టీం డీఎస్పీ సైదులు అన్నారు. నాచారం యాంటీ డ్రగ్స్ ఫోరం నిర్వాహకులు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి, నంది కొండ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాచారం చౌరస్తా నుండి హెచ్ఎంటి నగర్ పార్క్ వద్దకు నిర్వహించిన ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పలు కాలనీలలో తిరుగుతూ మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి సైదులు మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ఉద్యమంలా ప్రతిఒక్కరూ కదిలిరావాలన్నారు. తమ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎవరైనా డ్రగ్స్ క్రయవిక్రయాలు జరిపినస్త్రీతే 1908 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. నాచారం యాంటీ డ్రగ్స్ ఫోరం నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి నందికొండ శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణపై రెండవసారి ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్ తో పాటు సర్టిఫికెట్స్ అందించింది. ఈ కార్యక్రమంలో నాచారం పోలీస్ సిబ్బంది, ఈగల్ టీం సిబ్బంది, నాచారం మరియు హెచ్ఎంటి నగర్ డెవలప్మెంట్ ఫోరమ్ సభ్యులు పాల్గొన్నారు.




# నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ మండల అధ్యక్షుడు హరీష్ కుమార్ నాయి ఆధ్వర్యంలో



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 06 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా :** నేడు మంగళవారం నాడు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం, పుల్కల్ మండల అధ్యక్షుడు హరీష్ కుమార్ నాయి, మండల ప్రెసిడెంట్ శంకర్ నాయి,మరియు కోశాధికారి రాజు నాయి ,వీరి ఆధ్వర్యంలో, సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం, మిన్పూర్, గ్రామంలో నేడు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, నాయి బ్రాహ్మణ మినుపూరు గ్రామ అధ్యక్షుడిగా, మొగులయ్య నాయి, ఉపాధ్యక్షులు మనయ్యా నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయి, ప్రధాన కార్యదర్శి లింగం నాయి, ఎన్నుకోబడినారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు, వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, జిల్లా కోశాధికారి సత్తయ్య, మరియు మండల అధ్యక్షులు హరీష్ కుమార్, నాయి బ్రాహ్మణ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయి, కోశాధికారి రాజు, ఉప కోశాధికారి అంజయ్య, సలహాదారులు శేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, శివలింగం నాయి, మరియు వివిధ గ్రామ మండల నాయకులు పాల్గొనడం జరిగింది.....

# హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నాం-

గతానికంటే భిన్నంగా పట్టణాల అభివృద్ధి.-

రాష్ట్రంలోనే టాప్ మున్సిపాలిటీలుగా హుజురాబాద్,జమ్మికుంట.-

పట్టణాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే నిధుల కేటాయింపు..

హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జనవరి 6** పట్టణాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ,వాటి అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని హుజురాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్, జమ్మికుంట పట్టణ నాయకులతో సమీక్ష సమావేశాన్ని,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు,నాయకులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్,జమ్మికుంట పట్టణాల్లో పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని మేజర్,నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఎదిగిందని,వార్డుల్లో నెలకొన్న సమస్యలపై గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని వాటి సమస్యల పరిష్కారానికి ఎస్డిఎఫ్ నిధుల నుండి కొంత నిధులు వెచ్చించామని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మున్సిపాలిటీలకు 15 కోట్లు కేటాయించగా దాంట్లో హుజురాబాద్,జమ్మికుంట ఉండడం రెండు మున్సిపాలిటీలకు కలిపి 30 కోట్లు ఇవ్వడం హర్షణీయమని,ఆ నిధుల్లో భాగంగా పట్టణంలో ఉన్న అనేక సమస్యలకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని తెలిపారు.దాంతో పాటు జమ్మికుంట,హుజురాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులకు చెరొక 15 లక్షలు మొత్తం 30 లక్షల నిధుల కేటాయింపు లాంటి పనులు శరవేగంగా పూర్తి చేశామని తెలిపారు.బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు



ఆర్భాటం ఎక్కువ అభివృద్ధి తక్కువ..ప్రణవ్పట్టణాల్లో పేరుకుపోయిన సమస్యలకు ప్రధాన కారణం బీఆర్ఎస్,బీజేపీ పార్టీలేనని ఆర్భాటం తప్ప అభివృద్ధికి నిధులు కేటాయించలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టాలని,మొన్నటి అసెంబ్లీ సాక్షిగా కనీసం సభా మర్యాదలు పాటించని కౌశిక్ రెడ్డి ఇక్కడ వారి అభ్యర్థులు మున్సిపాలిటీల్లో ఏం పాటిస్తారని ప్రశ్నించారు?2 ఎంపీలు,ఎమ్మెల్యే కలిసికట్టుగా చీకటి ఒప్పందంలో పనిచేసినా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొనసాగించిన విజయదుందుభినే మున్సిపాలిటీలో కొనసాగుతుందని,వార్డుల అభివృద్ధితో పాటు రెండు మున్సిపాలిటీల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,ప్రభుత్వం కేటాయించిన నిధులు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులకు,కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో సంచార జాతుల సమ్మేళనం. విద్యా వికాసంతోనే సామాజిక సమరసత.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని పద్మావతి కళ్యాణమండపంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో 12 సంచార జాతి కులాల కుటుంబాల సమ్మేళనం ఘనంగా నిర్వహించబడింది. ఈ సభలో అఖిలభారత సమరసత కళా విభాగం కన్వీనర్ మాట్లాడుతూ దేశంలో అత్యంత నిరుపేదలైన సంచార జాతులకు రాజ్యాంగ ఫలాలు అందకుండా తరతరాలుగా వివక్ష కొనసాగడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వీరి స్థితిగతులపై సమరసత వేదిక సర్వే నిర్వహించి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తుందని, ఇప్పటికే హైదరాబాదులో ఈ జాతుల పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ సంచార జాతుల వారు భిక్షను వీడి, పిల్లలను చదివించి స్వాభిమానంతో బ్రతకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా 14 సంచార జాతులకు చెందిన సుమారు 200 మంది కుటుంబాలకు చలి నుండి రక్షణ కోసం దుప్పట్లను పంపిణీ చేశారు. సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ చదువు ద్వారానే ఈ కుటుంబాలలో జీవన వికాసం సాధ్యమవుతుందని, సంచార జాతుల అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేంద్రబాబు, కొల్లూరి రామారావు, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, గోపు బాలరాజు, సంతోష్ కుమార్ మరియు సామాజిక సమరసత కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్మార్ట్ వ్యవసాయంతో రైతు ఆదాయం పెంపు

ప్రతి నీటి చుక్కను ఆదాయంగా మారుస్తాం

స్మార్ట్ ఇరిగేషన్‌తో సుస్థిర వ్యవసాయం దిశగా ఆంధ్రప్రదేశ్

ఆటోమేషన్ మైక్రో ఇరిగేషన్‌తో దిగుబడులు పెంపే లక్ష్యం

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం సాంకేతికత, ఖచ్చితత్వం, స్థిరమైన అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం విజయవాడలోని గవర్నర్ పేట నందు గల సమగ్ర జలవనరుల నిర్వహణ ఒ రైతు శిక్షణ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూక్ష్మ సాగునీటిలో ఆటోమేషన్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నీటి వనరుల తగ్గుదల, వాతావరణ మార్పులు, సాగు వ్యయాల పెరుగుదల వంటి సవాళ్ల మధ్య రైతును కాపాడాలంటే వ్యవసాయాన్ని స్మార్ట్ వ్యవసాయంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. దేశానికి మార్గదర్శకమైన మైక్రో ఇరిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, "పర్ డ్రాప్ మోర్ క్రాప్" నుంచి "పర్ డ్రాప్ మోర్ రిటర్న్స్" దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఇకపై నీరు, ఎరువుల వినియోగం ఊహలపై కాకుండా సెన్సర్లు, డేటా, ఆటోమేషన్ ఆధారంగా జరగడంతో 20?30 శాతం నీటి ఆదా, కార్మిక వ్యయాల తగ్గింపు, దిగుబడి,నాణ్యత పెరుగుదల సాధ్యమవుతాయని చెప్పారు. ఉద్యాన, తోట, షేడ్ నెట్, గ్రీన్ హౌస్ మరియు అధిక విలువైన పంటలకు ఈ పథకం అత్యంత ఉపయోగకరమని వివరించారు. ఖజానా కింద హెక్టారుకు ?40,000 వరకు మద్దతుతో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతోందని తెలిపారు. చిన్న, సన్నకారు మరియు ఎస్సీ/ఎస్టీ రైతులకు 55%, ఇతర రైతులకు 45% సబ్సిడీ అందిస్తూ, ఇప్పటికే ఉన్న డ్రిప్‌లలోనూ ఆటోమేషన్ అమర్చుకునే వీలుందని చెప్పారు. ఎంపానెల్ చేసిన కంపెనీల ద్వారానే పారదర్శక అమలు, స్థిర ధరలు, అధికారి తనిఖీ అనంతరమే చెల్లింపులు, ప్రతి భాగంపై "ఐఎస్ఐ" ముద్ర తప్పనిసరిగా ఉంటుందని పేర్కొన్నారు. వారంటీ, సర్వీస్ సపోర్ట్, త్వరితగతిన ఫిర్యాదు పరిష్కారం కల్పిస్తూ రైతును ఎప్పుడూ భరోసాగా నిలబెడతామని స్పష్టం చేశారు. నీటి, విద్యుత్, ఎరువుల ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి, రైతు ఆదాయం స్థిరపడేలా ఆటోమేషన్ ఆధారిత మైక్రో ఇరిగేషన్ వ్యవసాయ సంస్కరణగా నిలుస్తుంది. స్మార్ట్ వ్యవసాయంతో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి ఆదర్శంగా నిలబెడదామని మంత్రి అచ్చెన్నాయుడు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

# ఎలాంటి మందులు లేకుండా శరీరంపై ఒత్తిడి కలిగించి, అయస్కాంత పద్ధతుల్లో చికిత్స.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణంలో బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు నిత్యాన్న దాన సత్ర భవనంలో జనవరి ఒకటవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు విజయవంతంగా ఉచిత ఆరోగ్య క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంపులో డాక్టర్లు టి. హెచ్. ముఖేష్ చౌదరి, అక్యు ప్రెషర్లు డి .ఏ .టి. మరియు గురుప్రీత్ సింగ్ హాకీ ప్రెషర్లో డి.ఎ.టి. చోరా పటేల్ పాల్గొని మోకాలి నొప్పులు, ఊబకాయం, రక్తపోటు, మధుమేహం, గ్యాస్ మలబద్ధకం, గర్భాశయనొప్పి, వెన్ను, కీళ్ల నొప్పులు, దీర్ఘకాలిక తలనొప్పి, సయాటికా, కంటి, ముక్కు, గొంతు, చెవి సమస్యలు, ఎత్తు పెరగడం, పక్షవాతం, ఫైల్స్ మలవ్యాధి, డిప్రెషన్, మానసిక ఒత్తిడి, చేతుల్లో, పాదాల్లో తిమ్మిరి-జలతరింపు వంటి వ్యాధులు నయం కొరకు పలువురికి చికిత్స చేశారని నిర్వాహకులు కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవాధ్యక్షులు, పొలాస నరేందర్ ఇన్చార్జి బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లా బీసీ సంఘం నేతలు మారం కుమార్, కూరగాయల కొమురయ్య, ఉయ్యాల భూమయ్య, ఇల్లందుల వెంకటేష్ అన్నారు. ఇట్టి ఆరోగ్య క్యాంపును చాలామంది సద్వినియోగం పరుచుకున్నారని నిర్వాహకులు కొండ దేవయ్య పటేల్ తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, అన్ని రంగాల్లో విజయం సాధిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి ఆరోగ్య ఉచిత క్యాంపుల్లో రాజస్థాన్, ఛత్తీస్గఢ్ నుండి వచ్చి చికిత్స చేసిన డాక్టర్లు టి హెచ్ ముఖేష్ చౌదరి, గురుప్రీత్ సింగ్, చోరా పటేల్లను నిర్వాహకులు కొండ దేవయ్య, పొలాస నరేందర్, కూరగాయల కొమురయ్య, మారం కుమార్, ఇల్లందుల వెంకటేష్ తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించి రాజన్న చిత్రపటాలను బహూకరించి నారు. ఈ కార్యక్రమంలో నామాల పోశెట్టి, ఉయ్యాల భూమయ్య, ఐలవేణి నరసయ్య, కొండ కనుకయ్య, సాయి కృష్ణ, రాజు, రామస్వామి గౌడ్, రాజేశం, తిరుపతి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 10 వ తారీఖు వరకు అభ్యంతరాలు స్వీకరణ

### మున్సిపల్ ఎన్నికలపై పొలిటికల్ పార్టీలతో సమీక్షలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల, జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో ప్రకటించిన ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ మున్సిపల్ ఎన్నికల రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను, మరియు పొలిటికల్ పార్టీ నాయకులు లేవనెత్తిన అంశాలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఏవైనా అభ్యంతరాలు ఉంటే జనవరి 10 వ తేదీ లోపు వ్రాత పూర్వకంగా తెలపాలని కోరారు.ప్రధానంగా ఒకే కుటుంబానికి చెందిన వారి పేర్లు వేరువేరు వార్డుల్లో ఉండటం, విలీన గ్రామాల్లోని వారందరినీ ఒకే వార్డులో ఉంచకపోవడం, పట్టణంలో ఒకే ప్రాంతానికి చెందిన వారిని రెండు, అంతకంటే ఎక్కువ వార్డుల్లోకి మార్చడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని తెలిపారు.వీటిపై మున్సిపల్ కమిషనర్ లు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పొలిటికల్ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లు, పొలిటికల్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com